ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543 ఉదయం ** TELEPHONE: 4343

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
	రూ. పై.	రూ. పై.
ఒక మాసానికి	5-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

వర్క్స్ మేనేజర్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 331 విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

121064

సంపుటి 9 సంచిక 276 విజయవాడ, ఏప్రిల్ 9, 1969 బుధవారం 6 పేజీలు 12 పైసలు

ఆంధ్రజ్యోతి
(సచిత్ర వారపత్రిక)
★
మీ బడ్జెటానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారంవస్తుంది చదవండి
★
పేజీలు: 64 వెల: 40 పైసలు

న్యూఢిల్లీకి ముఖ్యమంత్రి, తెలంగాణా నాయకుల ప్రయాణం

ప్రధాని ఏర్పాటుచేసిన సభలో అనుసరించదగు వైఖరిని గురించి తెలంగాణా శాసన సభ్యులతో, మంత్రులతో శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చలు

"ది లా సా"

న్యూఢిల్లీ సమావేశం జయప్రదంకాగలదన్న ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వెల్లడించారు."—వార్త

శ్రీ కొండా లక్ష్మణ్ నివాసగృహంలో డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ జె. చొక్కారావు ప్రభృతుల సమాలోచనలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, ఏప్రిల్ 8—

తెలంగాణా సమస్యపై ప్రధాని పదవతేదీన ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొనడానికి ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి నేడిక్కడ నుంచి ఢిల్లీ వెళ్ళారు.

ముఖ్యమంత్రి ప్రయాణం చేస్తున్న విమానంలోనే తెలంగాణా నాయకులు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ సూకల రామచంద్రారెడ్డి, ప్రాంతీయ సంఘం చైర్మన్ శ్రీ జె. చొక్కారావు కూడా ఢిల్లీ వెళ్ళారు. రెవిన్యూ మంత్రి శ్రీ వి.బి. రాజారావు ఢిల్లీ వెడతారు.

ఢిల్లీకి ఒకటిరెండు రోజుల్లో వెళ్ళడానికి ముందు ముఖ్యమంత్రి తెలంగాణా మంత్రులతోను, శాసనసభ్యులతోను సంప్రతింపులు జరిపారు.

ముగురు తెలంగాణా నాయకులు శ్రీ కొండాలక్ష్మణ్ నివాసభవనంలో సంప్రతింపులు జరిపారు. తాము అనుసరించవలసిన విధానం గురించి వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

తెలంగాణా ఆందోళన కొందరు రెచ్చగొట్టిన చర్యఅని, దీర్ఘకాలం వుండితీరవలసిన ముఖ్యమంత్రి భావిస్తున్నారు. తమ్మితిత్తు యాన్ని ఆయన పదేపదే వ్యక్తం చేశారు.

కడదిన 12 సంవత్సరాలలో తెలంగాణా ప్రాంతానికి జరిగిన అన్యాయాలను తొలగించడానికి జనవరి 19 వ తేదీ అఖిలపక్ష సమావేశంలో ఒప్పందంచేసేరకు ప్రభుత్వం అనేకచర్యలు గైకొన్నదని ఆయన వివరించారు.

సుప్రీంకోర్టు తీర్పుదృష్ట్యా ముల్కీ నిబంధనల రద్దుతో ఏర్పడిన పరిస్థితిని తొలగించడానికి అవసరమైతే రాజ్యాంగం సవరించడానికి కేంద్రం చర్యలు గైకొనగలదని అన్నారు తెలంగాణా ఆందోళన సమసిపోగలదని ముఖ్యమంత్రి భావిస్తున్నారు.

తెలంగాణా నాయకులు "ఒక్కటి తప్ప మిగిలిన ప్రాయోజనాలు" ఢిల్లీ సంప్రతింపులలో పాల్గొనడం లేదనే విషయం సూచనప్రాయంగా తెలిసిన ప్రాంతీయ కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో ప్రకటించగలదని వెల్లడిస్తున్నాయి.

తెలంగాణా ఆందోళన విరామ విస్తృతుడు శ్రీ పి. వెంకటసుబ్బయ్య మాటాడుతూ, పదవతేదీన ఏర్పాటుచేసిన పదమన్న విస్తృత ప్రాతినిధ్యపై జరిగేందుకు వీలుగా సమావేశానికి మరి కొంతమంది కాంగ్రెసువాదులను కూడా ఆహ్వానించాలని సూచించారు. ఈ సమస్య పరిశీలనకు శ్రీమతి గాంధి అంగీకరించినట్లు తెలుస్తున్నది.

తెలంగాణా సభ్యుల అభిప్రాయాలను పార్టీ కార్యదర్శి తెలుసుకోవాలని మరొక సభ్యుడు సూచించారు. ఈ సమస్య మెమొరాండమ్ ఇవ్వవలసివారు ఉన్నట్లు శ్రీమతి గాంధి చెప్పారు. కాంగ్రెసువాదులలో కూడా ఈ సమస్యపైపరిశీలనలు ఏర్పడినాయని, చర్చలు ఫలవంతంగా జరగాలంటే ఉభయ పక్షాల వారిని ఆహ్వానించాలని ప్రధాని అన్నారు.

"ప్రత్యేక రాష్ట్రం లేకుండా ఎట్టి పరిష్కారం వారిని సంతృప్తి పరచజాలదు" అనే విషయంలో కూడా స్పష్టమయింది.

అయితే తెలంగాణా రక్షణం అనుటకు రాజ్యాంగ బద్ధమైన ఏర్పాట్లు చేసినట్లయితే అట్టి ప్రతిపాదనను రాష్ట్ర సమైక్య దృష్ట్యా పరిశీలించవచ్చు.

ఇట్టి ప్రతిపాదన చేయవలసిన బాధ్యత ఇప్పుడు కేంద్రపైఉన్నది.

ఢిల్లీలో పదవతేదీన జరగబోయే సమావేశంలో చర్చలు ప్రాథమికమైనవి మాత్రమేనని అంటున్నారు.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8— తెలంగాణా సమస్య పరిష్కారానికి ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటుచేయడం వల్ల ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం విన్న అభిప్రాయం దించింది.

ఈ సమస్యను లేవనెత్తిన పార్టి కార్యదర్శి శ్రీ పి. వెంకటసుబ్బయ్యమాటాడుతూ, పదవతేదీన ఏర్పాటుచేసిన పదమన్న విస్తృత ప్రాతినిధ్యపై జరిగేందుకు వీలుగా సమావేశానికి మరి కొంతమంది కాంగ్రెసువాదులను కూడా ఆహ్వానించాలని సూచించారు. ఈ సమస్య పరిశీలనకు శ్రీమతి గాంధి అంగీకరించినట్లు తెలుస్తున్నది.

శ్రీ బినాయక్ ఆచార్య

భువనేశ్వర్, ఏప్రిల్ 8— ఒరిస్సా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా శ్రీ బినాయక్ ఆచార్య విన్న రాత్రి జరిగిన పార్టి సమావేశంలో ఎన్నికైనారు. ఇప్పటివరకు ఈ స్థానంలో శ్రీ పదాలవత్రిపాఠీ వున్నారు.

లోకంతీరు

"సుపుత్రుడేదే ఎక్కడా
భోజనానికి కూడా రాకుండా
తిరుగుతున్నాడే?
మునిసిపల్ ఎన్నికల
కార్యాలయంలో మకాం
పెట్టాడు అక్కడే భోజనం
నిద్రా .....

తెలంగాణా ఆందోళన

మంగళవారంనాడు మరి 83 మంది అరెస్టు

హైదరాబాద్‌లో కట్టుదిట్టంగా పోలీస్‌బందోబస్తు

జైలులో నిరవధిక నిరశనదీక్షకు ఇద్దరు డిటెన్యూల నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, ఏప్రిల్ 8—

తెలంగాణా ఆందోళన సందర్భంగా ముందు జాగరూక చర్యగా నేడు మరి 83 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

దీనితో గత మూడు రోజులుగా తెలంగాణా ఆందోళన సందర్భంగా అరెస్టయిన వారి సంఖ్య 417కు హెచ్చింది.

తెలంగాణా ప్రజా సమితి రేపు మూడు మధ్యదిగా సత్యాగ్రహాలు ప్రారంభించనున్న కారణంగా, నగరంలో హెచ్చుగా పోలీసు దళం బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది.

విద్యార్థులు ప్రదర్శనలు చేశారు. అయితే పోలీసులు సకాలంలోవచ్చి ఆ ప్రయత్నాన్ని నివారించారు. కొత్తపేట ఒక అమ్మాయిపై పెద్ద ఎత్తున రాళ్ళు దువ్వడం జరిగింది.

నగరంలోని కొన్ని ప్రాంతాలలో నిరశన దీక్షకు అండగుతున్న ప్రదేశంలో వున్న గుడారాలను నేడు కూడా పోలీసులు తొలగించారు.

విద్యార్థులచే ప్రింటింగ్ ప్రెస్ దగ్ధం

విద్యార్థులు నిన్నరాత్రి నికింద్రాబాద్‌లో ఒక ప్రింటింగ్ ప్రెస్‌కు నిప్పుపెట్టారు. నికింద్రాబాద్‌లో నేడు కూడా దుకాణాలను మూసివేయడం జరిగింది.

విద్యార్థులు నిరశనదీక్షకు కూర్చున్న ప్రదేశంలో గుడారాలను పోలీసులు తొలగిస్తున్నట్టు విద్యార్థినాయకులు తెలిపారు.

పాతనగరంలో దాదులాపాటి దగ్గర ఒక అర్టీ. సి. బస్సుకు నిప్పుపెట్టడానికి కొందరు వ్యక్తులు ప్రయత్నించారు.

నిరశనదీక్ష జైలులోని డిటెన్యూల నిర్ణయం

ప్రజాస్వామ్య ఎమర్జెన్సీ నిరశనదీక్ష ప్రారంభించి నేటికి పదవరోజు నిరశనదీక్ష ప్రారంభించాలని ముగ్గురు డిటెన్యూలు జైలులో ఇద్దరు డిటెన్యూలు శ్రీ జి. మల్లికార్జున్, శ్రీ ఎ. వెంకటేశ్వరరావులు నిర్ణయించారు.

శ్రీ పుల్లారెడ్డి ప్రకటన

కొన్ని "స్వార్థపరులు" ఇటీవల జరుగు

(మిగతా 3 వ పేజీలో)

హైదరాబాద్‌లో ప్రత్యేక రాజభవన్ ఎదుట 'ధరణా'

17 మంది జనసంఘం వలంటీర్ల అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 8—రాజ్ భవన్ ఎదుట "ధరణ" సందర్భంగా నేడు మూడవ రోజున 17 మంది జనసంఘం వలంటీర్లను ఏపేరవు ఉత్తర్వుల నుల్లంఘించినందుకు పోలీసులు తమ జీపులో నికి తీసుకొన్నారు. రాజ్ భవన్ ఎదుట నేడు "ధరణ" జరిపినందుకు అరెస్టయిన 17 మంది జనసంఘం వలంటీర్లలో పరంగిరి పలా పార్టీ కార్యదర్శి శ్రీ జె. రామిరెడ్డి నిటి కాయిండ్ సెక్రటరీ శ్రీ అర్. అంజనేయులు కూడా వున్నారు.

రాష్ట్ర మంత్రివర్గాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని తెలంగాణా రక్షణఉద్యమంలో జరిగిన "అవకతవకల" విచారణకు కేంద్ర ఉన్నతాధికార సంఘం నియమించాలని వారు కోరారు.

హైదరాబాద్ వీధిలో ముగ్గురు బాలుర సాహసచర్య

రాష్ట్ర విసరి బస్సును ధ్వంసం చేసిన ఉదంతం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 8— చేతిలో రాళ్ళు తప్ప మరి ఏ ఆయుధాలులేని ముగ్గురు బాలురు నడుపగలదు నేడు అతి రద్దీగా వుండే ట్యాంక్ స్ట్రీట్‌లో రోడ్డు కడ్డంగా నిలుచుని ఒక బస్సును విలవిసేసే బస్సు అద్దాలను పగులగొట్టిన సంఘటన ఒకటి తెలిసి వచ్చింది.

నేడు ముగురు ట్యాంక్ స్ట్రీట్‌లో రోడ్డు కడ్డంగా నిలిచి బస్సును ఆపివేశారు. అనంతరం ప్రయాణీకులను దిగవలసిందిగా ఆదేశించారు. ప్రతి ఒక్కరు వారి ఆదేశాన్ని పాటించక తప్పలేదు.

తెలంగాణా ప్రదర్శకులుగా చెప్పబడుతున్న ఈ ముగురు బాలురు ప్రయాణీకులు బస్సును ఖాళీ చేయగానే బస్సు అద్దాలను వరుసగా పగులగొట్టి పోలీసులు వచ్చేలోగా పారిపోయారు.

ప్రత్యేక తెలంగాణా కోరుతూ కిషన్ గుడ్‌కు చెందిన మూడవరాలి అనే చోట పోస్టు పాస్ 24 గంటల పరిశీలనకి జరిపినట్లు ప్రజా సమితి వర్గాల ద్వారా తెలుస్తున్నది.

మద్రాసు, ఏప్రిల్ 7— మద్రాసు, బెంగుళూరు విమానాలు రాకపోకలు నిర్వహించడానికి విమానాలు లేనందువలన ఇండియన్ ఎయిర్‌లైన్స్ సర్వీసులను రద్దు చేసింది.

తాజావార్త

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8— పశ్చిమ గుడువారంలో పుగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తెలంగాణా సమస్యను గురించి ప్రతిపక్ష నాయకులతో సంప్రదించగలరని హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోకసభలో ప్రకటించారు.

తెలంగాణా ఆందోళనకు 60 మంది కాంగ్రెసు శాసనసభ్యుల మద్దతు

—శ్రీ కొండా లక్ష్మణ్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, ఏప్రిల్ 8—

తెలంగాణాలో ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణా శాసన సభ్యులలో అందోళనకు 60 మంది 60 మంది బలపరుస్తున్నారని శ్రీ కొండా లక్ష్మణ్ నేడు చెప్పారు

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేయాలన్న వాదనను బలపరుస్తు ఇప్పటికి 20 మంది తెలంగాణా శాసన సభ్యులు ప్రకటించారని, ముఖ్యమంత్రి ఎంత ఒత్తిడి తీసుకొని వచ్చినప్పటికీ, శనివారం నాడు ప్రాంతీయసంఘం సమావేశం కావడానికి ముందు తెలంగాణా ప్రజల అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ మరి కొంతమంది ప్రకటనలు చేయవచ్చునని ఆయన అన్నారు.

ప్రత్యేక తెలంగాణాను తెలంగాణా శాసన సభ్యులలో కనీసం మూడింట ఒక వంతు సంఖ్యలో సభ్యులు బలపరచినప్పటికీ తాను రాజీనామా చేయగలనని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పినట్టు తాను ఢిల్లీ వెళ్ళినప్పుడు ఒక కేంద్ర నాయకుడు తరఫున చెప్పారని శ్రీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

సమైక్యతకు కృషిచేయాలని జర్మయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 8— రాష్ట్రంలో సమైక్యత పరిరక్షణకు కృషిచేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సంఘాలు, సమైక్యవాదిగా పరిగణించబడే వర్గాల ఆధ్వర్యంలో శ్రీ జర్మయ్య విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ కొండా లక్ష్మణ్ నిరశన దీక్ష విరమణ

హైదరాబాద్, ఏప్రిల్ 8—గత మూడు రోజులుగా సాగిస్తున్న నిరవధిక నిరశన దీక్షను మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నేడు విరమించారు.

ఏకోర్కెలు మద్దతుగా గాని, లేదా నిరసనగా గాని తాను నిరశనదీక్ష ప్రారంభించలేదని, 'ఆవేదన' ప్రధానమైనదే నిరశనదీక్ష ప్రారంభించానని శ్రీ లక్ష్మణ్ తెలియచేశారు. ప్రజానాయకులు, కార్యవర్గాలు విజ్ఞప్తిచేసినందున, తాను నిరశనదీక్ష విరమిస్తున్నట్టు ఆయన ప్రకటించారు.

1969 ఏప్రిల్ 9 బుధవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర చైత్ర బహుళ సప్తమి
సప్తమి: ఉ॥ 8–34 పూర్వాషాఢ: రా॥ 8–25
వర్జ్యం: ఉ॥ 6–55 నుంచి 8–25 వరకు
రా॥ 3–55 నుంచి 5–30 వరకు

1969 ఏప్రిల్ 10 గురువారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర చైత్ర బహుళ అష్టమి
అష్టమి: ఉ॥ 6–25 నవమి: తె॥ 4–30
ఉత్తరాషాఢ: రా॥ 7.07
వర్జ్యం: రా॥ 3–10 నుంచి 4–42 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

"రానివ్వండి, రానివ్వండి"

న్యూఢిల్లీనుంచి నిన్న హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి పత్రికావిలేకరుల ప్రశ్నలకు చెప్పిన ప్రత్యుత్తరాలలో గమనార్హమైనవి కొన్ని వున్నాయి. ముందుగా దీన్ని చూడండి:

ప్రశ్న: "శ్రీ కొండా లక్ష్మణ్ నిరశన వ్రతం చేస్తున్నారుకదా?"

సమాధానం: "అవునట. పత్రికలలో చూశాను."

ఈ "అవునట"లోని "అట"లో చులకన లేదా? దీనిలో విరసన లేదా? నిన్న మొన్నటివరకు తన మంత్రివర్గంలో సభ్యుడుగా వున్న ఒక తెలంగాణా ప్రముఖుని విషయంలో ఈ "అట" ప్రయోగంతగునా? దీనిలో గర్భితమై వున్న "సుపీరియారిటీ కాంప్లెక్స్" ద్వారానే ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు ప్రస్తుతం కానవస్తున్న తీవ్ర విపత్తును ముఖ్యమంత్రి తెచ్చిపెట్టబోరనడం నిరాధార విమర్శ కాగలదా?

శ్రీ లక్ష్మణ్‌నే కాదు, శ్రీ సంజీవరెడ్డిని కూడా ముఖ్యమంత్రి ఒక చెణుకు చిలికినట్లుగానే అనుమానించవలసి వస్తున్నది. "సంజీవరెడ్డిగారిని రాష్ట్రంవచ్చి చూచివెళ్ళమని మీరు ఆహ్వానించారా? వారు ఎప్పుడు వస్తున్నారు?" అనే ప్రశ్నకు ఆయన సమాధానం "నా ఆహ్వానం ఏమిటంది? వారు 11న ఎల్లాగో ఇక్కడికి వస్తున్నారు" అని.

ఈ మధ్యనే న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులు — అన్ని ప్రాంతాల వారేకాక, అన్నిపార్టీలవారు కూడా— స్పీకర్ సంజీవరెడ్డిగారి యింటిలో సమావేశమై, ఆంధ్రప్రదేశ్ సమైక్యతా రక్షణకు ఆయన స్వయంగా చొరవతీసుకోవాలని, కృషిచేయాలని కోరడం జరిగింది లోక్‌సభలో ఇతర రాష్ట్రాల సభ్యులలో పెక్కుమంది సయితం దాదాపు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని సంజీవరెడ్డిగారిని ఒకసారి రాష్ట్రానికి వచ్చివెళ్ళవలసిందిగా ముఖ్యమంత్రిగా కోరడం సముచితంగా వుండేదికదా? ఆ పని తాను చేయకపోగా "నా ఆహ్వానం ఏమిటంది?" అని బదులు చెప్పడంలో "పిలవని పేరంటంగా ఆయనే వస్తున్నారు." అనే ధ్వని స్పష్టంగానే లేదా?

ఇంతేకాదు. ఒక ఇంగ్లీషు పత్రికలో వెలువడిన "రిపోర్ట్" ప్రకారం, "Naturally, when Mr. Sanjiva Reddy comes here he can talk to friends if he wants. It is a question of friends who want to be helpful. I have no objection to speak to friends." అని కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంలో చెప్పడం జరిగింది. దీన్ని ఏమిగా మనం అర్థం చేసుకోవాలి? సంజీవరెడ్డిగారు హైదరాబాద్‌లో ఆయన మిత్రులతో మాట్లాడితే తనకు అభ్యంతరంలేదని అనుకోవలెనా? లేక, ఆయన మిత్రునివలె తనవద్దకు వస్తే, ఆయనతో మాట్లాడ్డానికి తనకు అభ్యంతరం లేదని అనుకోవలెనా? ఏ విధంగా దీనికి అర్థం చెప్పుకున్నా, ఈ చలుకులలో స్వాతిశయం ధ్వనించడంలేదా?

కాగా, ఢిల్లీలో ఈ 10 వ తేదీని జరగనున్న ఉన్నతస్థాయి సమావేశాన్ని గురించిన ప్రశ్నోత్తరాలను చూడండి:

ప్రశ్న: ఒక పరిష్కారం యిప్పుడు వున్నదా? లేక ఆ (ఢిల్లీ) సమావేశంలో ఒక పరిష్కారాన్ని గూర్చి అన్వేషిస్తారా?"

సమాధానం: "రెండూ కావచ్చు."

ప్రశ్న: "మీ దగ్గిర ఏదైనా పరిష్కారం వున్నదా?"

సమాధానం: "నా దగ్గర యిదమిత్థమని లేదు."

ఈ ప్రత్యుత్తరాల తాత్పర్యమేమిటి? ఢిల్లీ సమావేశాన్ని జరుపుతున్నవారి ఆలోచన లేవో తనకు తెలియక పోవడమేకాక స్పష్టమైన పరిష్కార మార్గం తన మనస్సులో నైనా లేదని కాదా? రాష్ట్రి ముఖ్యమంత్రి ఇంత అయోమయ స్థితిలో వుండగా ఆయన రాష్ట్రం భవిష్యత్తును ఏ విధంగాకాపాడగలరో ఆయనకే తెలియాలి!

పోతే నిన్నటి ప్రశ్నోత్తరాలలో కీలక ఘట్టాన్ని చూడండి!

ప్రశ్న: "కాంగ్రెస్‌వాదులలో కొందరు, మిగిలిన రాజకీయపక్షాలవారు కొందరు మీరు ముఖ్యమంత్రి పదవినుంచి తప్పుకుంటే సమస్య పరిష్కారమవుతుందని అనేదానికి ఏమి చెబుతారు?"

సమాధానం: "ఇది వ్యక్తిగతమైన ప్రశ్న."

ప్రశ్న: "రాజకీయ పరిష్కారం కావాలని అంటున్నారు. రాజకీయ పరిష్కారం ఏమిటి?"

సమాధానం: "మీరు యిది రోజూచూస్తూ వుంటే, రాజ్యాంగ పరిష్కారం ఏమిటి? దీని వెనకాల రాజకీయాలు వున్నాయని తేటతెల్లం కావడం లేదా?"

ప్రశ్న: "విద్యార్థులను వెనక్కినెట్టి రాజకీయవేత్తలు ఒక్కరొక్కరే క్రమంగా రంగం మీద అవతరిస్తూవుండడం మీరు చూస్తున్నారు కదా?"

సమాధానం: "రానివ్వండి, రానివ్వండి..."

ఈ "రానివ్వండి, రానివ్వండి"లో ఆత్మ విశ్వాసం కంటె ఔదాసీన్యమే అధికంగా లేదా? అదినుంచీ ముఖ్యమంత్రి ప్రదర్శిస్తున్న ఔదాసీన్యవైఖరిపల్లనే ఈనాడు మనరాష్ట్రంలో ఇంత చిచ్చు పుట్టలేదా? ఈ "రావ్వివండి, రావివ్వండి" మంత్రాన్ని ముఖ్యమంత్రి జపిస్తూ పోతే, రాష్ట్రివిభజన రానేవచ్చి కూర్చోదా?

ఏమైనా, పలుపురు సూచిస్తున్న రాజకీయ పరిష్కారంపట్ల తన వైముఖ్యాన్ని ముఖ్యమంత్రి పైసమాధానంలో స్పష్టంచేశారు. ఏదో రాజకీయ ప్రయోజనాన్ని కోరుతున్నవారే రాజకీయ పరిష్కారాన్ని సూచిస్తున్నట్టు కూడా ఆయన ఆరోపించారు.

సంకుచితమైన రాజకీయ ప్రయోజనాన్ని కోరి, ఏ పక్షమైనా రాజకీయ పరిష్కారాన్ని సూచిస్తే, దాన్ని గర్హించవలసిందే. కాని, రాష్ట్రిసమైక్యత రక్షణకాంక్ష ఒక విశాల—ఒక విశిష్ట రాజకీయ ప్రయోజనం కాదా? దాన్ని కోరి, రాజకీయ పరిష్కారాన్ని సూచిస్తే, దాని దోషమేమిటి?

ప్రస్తుత విషమ పరిస్థితులలో రాజకీయ పరిష్కారం తప్ప మరొకటి రాష్ట్రి సమైక్యతను రక్షించలేదని భావిస్తున్నవారు కొంచెం గుంభనగా చెబుతున్న మాట—ప్రస్తుత పరిస్థితులను కల్పించినవారు వారి వారి పదవులనుంచి తప్పుకొని, నాయకత్వాన్ని ఇతరులకు అప్పగించవలెనని మాత్రమే!.

గుంభన దేనికని మరికొందరు — శేషలం ప్రతిపక్షాలకు చెందినవారే కాక, డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు సమేతంగా కొందరు కాంగ్రెసువారు కూడా — ముఖ్యమంత్రి తన పదవినుంచి వైదొలగనిదే ప్రస్తుతం సమస్యా పరిష్కారానికి తగు వాతావరణం నెలకొనలేదని కుండబద్దలగొట్టినట్టు చెబుతున్నారు. ఎంతో చిత్తశుద్ధితో, కేవలం రాష్ట్రం క్షేమాన్ని, దాని భవిష్యత్తును కాంక్షించి మాత్రమే ఈ మాట చెప్పేవారు దీన్ని చెబుతున్నా, ముఖ్యమంత్రి దీన్ని రాజకీయాలలో "ఒక ఆట"గా కొట్టిపారవేస్తున్నారు.

ఏ వైపునుంచి ఏ సూచనలు వస్తున్నా, వాటిని ముఖ్యమంత్రి తనవిధంగాకొట్టివేస్తుండగా రాష్ట్రి పరిస్థితులు నానాటికి దిగజారిపోతున్నాయి. ఈ విషయాన్ని ఆయన దృష్టికి తెస్తే, ఆయన "రానివ్వండి, రావివ్వండి" అనేదాన్ని కొద్దిగా మార్చి "కానివ్వండి, కానివ్వండి" అని బహుశా చెబుతారు.

స్పీకర్‌గా శ్రీ సంజీవరెడ్డి విశిష్టత

తెలంగాణా సమస్యను పరిష్కరించడానికి లోకసభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి తీసుకున్న చొరవకు సభలోని అన్నిపక్షాలవారి సమర్థన లభించింది.

ఒక సమస్యా పరిష్కారానికి ఇండియా పార్లమెంటు చరిత్రలో ఒక స్పీకర్ ఇంతగా అందరి సమర్థనకు పాత్రమైన చొరవను తీసుకొనడం ఇదే ప్రథమం.

అందరు అనుకున్నట్టుగానే మొన్నటివారం పార్లమెంటు చర్చలలో తెలంగాణా సమస్యకు హెచ్చు ప్రాధాన్యం లభించింది. కాని, ఈ సమస్యను గురించి స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి తన సొంతరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులతో ఇదివరకే చర్చించారు.

మామూలు పరిస్థితులలో అయితే స్పీకర్ తీసుకున్న ఈ చర్యను విమర్శకు గురైవుండేది. ఎందువల్లనంటే, లోకసభ సమావేశాలకు అధ్యక్షత వహించడం మినహాయిస్తే స్పీకర్ సాధారణంగా ఇతర విషయాలలో జోక్యం కలిగించుకోరు.

కాని, సభలోని ఏ వర్గంకూడా శ్రీ సంజీవరెడ్డి చర్యను విమర్శించలేదు. వారికి ఆయన చర్యలో ఎలాంటి విచాదాస్పదమైన విషయం కానరాలేదు. ఇది ఆయన విస్పష్టీకరత్వానికి నిదర్శనం, అంతే కాదు; సభలోని వివిధవర్గాలకు ఆయనపట్లగల గౌరవానికి సయితం కారణం.

శ్రీ సంజీవరెడ్డికి ప్రజాహృదయ స్పందన ఎలా వున్నదో పూర్తిగా అవగతం. ఆయన ప్రజాసామ్యం నాయకుడు. 1967ఎన్నికల అనంతరం లోకసభలో ప్రతిపక్షాల బలం బాగా పెరిగినప్పటికీ, ఆ సభాకార్యకలాపాలు సమరవంగాసాగడం ఆయన చాకచక్యానికి కారణం.

మూడవ లోకసభలో స్పీకర్ ఆదేశాన్ని ధిక్కరించినందుకు సభ్యులను సభనుంచి వెలివేయడం, బహిష్కరించడం అతి తరచుగా జరుగుతూ వుండేది. కాని, శ్రీ సంజీవరెడ్డి హయాంలో ఒక్క సభ్యుని కూడా బయటికి వెలవడం జరగలేదు. "మిత్రులను బయటికి వెలవడంలో నాకు విశ్వాసం" లేదని శ్రీ సంజీవరెడ్డి తరచుగా అంటూవుంటారు. నిజానికి. తనను బయటికి వెలవించివేయవలసినంతటి తీవ్రంగా ఏ సభ్యుడు ఇంతవరకు స్పీకరును ధిక్కరించలేదు.

ఆంధ్రప్రదేశ్‌లో సర్వజేయడానికి ఒక పార్లమెంటరీ కమిటీని నియమించాలని సూచించడం

"నా ఫేస్"
పార్లమెంటరీ విలేకరి

ద్వారా స్పీకర్ ఈ సమస్యపై లోకసభలో చర్చ జరగడానికి అవకాశం కల్పించారు. తెలంగాణా హక్కుల రక్షణ విషయమై జరిగిన పెద్దమనుషుల ఒప్పందంలో తాను కూడా భాగస్వామినని, ఆ ఒప్పందం సరిగా అమలుజరగకపోవడంలో తన బాధ్యతకూడా కలదని ఆయన బాధను వ్యక్తం చేసి, ఈ సమస్యను ఇప్పుడు పరిశీలించవలసి వున్నదని స్పష్టంచేశారు. స్పీకర్ ప్రతిపాదనపట్ల సభలో ఏకగ్రీవాభిప్రాయం కానవచ్చింది. అందువల్ల, ఈ చర్చకు సమాధానం ఇవ్వడానికి వ్యవధి కావాలని హోం మంత్రి శ్రీ చవాన్ కోరారు.

కాని, ఇంతలో ఈ వ్యవహారంపై చిన్నవివాదం బయటపడింది. అలాంటి పార్లమెంటరీకమిటీని నియమించడం రాష్ట్రి అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకొనడమే కాగలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఇందుమూలంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిపై లోకసభలో శ్రీ మధులిమాయే హక్కుల తీర్మానం తెచ్చారు.

పార్లమెంటరీ కమిటీ నియామకం విషయంలో స్పీకర్ మాదనను శ్రీ చవాన్ తోసిపుచ్చలేదు గాని అలాంటి కమిటీ పెద్దగా పొరించేది ఏమీ వుండదని వ్యక్తిగతంగా తాను అభిప్రాయం పడుతున్నట్టు చెప్పారు. ఈ విషయాన్ని ఆయన పూర్తిగా స్పీకరుకు వదిలిపెట్టగా. ఇది విర్ణయించవలసింది తాను కాదని, సభవారే విర్ణయించాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఇండియా మీదుగా హానోయ్‌కి సోవియెట్ విమానాలు

పోతే, మొన్న లోకసభలో మరొక సమస్య ప్రాధాన్యం వహించింది. ఇండియా మీదుగా హానోయ్ వెడుతున్న రష్యన్ విమానం ప్రమాదానికి వచ్చింది. ఇండియా మీదుగా విమానం ద్వారా సోవియెట్ యూనియన్ హానోయ్‌కి మిలిటరీ సప్లయిలు చేస్తున్నదనడానికి సాక్ష్యాలు బుడాపెస్ట్ రేడియోను పేర్కొన్నారు. ఇందుకు విదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ బదులు చెబుతూ రష్యాకు చెందిన ఇల్యూషిన్–18 విమానాలు ఇండియా మీదుగా హానోయ్ వెళ్లడానికి ప్రత్యేకానుమతిపొందివున్నవని, ఇండియా మీదుగా ఎలాంటి మిలిటరీ సప్లయిలు రవాణా జరగలేదన్నారని మన విదేశాంగమంత్రి సమాధానం చెప్పారు. అయితే, శ్రీ దినేష్‌సింగ్ చెప్పినట్టు, ఇండియా మీదుగా వెళ్లిన రష్యన్ విమానాలు సివిలియన్ విమానాలు కావని ఒక స్వతంత్ర పార్టీ సభ్యుడు పేర్కొన్నాడు. హానోయ్‌కి రష్యన్ విమానాలు తన భూభాగంమీదుగా వెళ్ళడానికి చైనా అనుమతి నిరాకరించిందన్న వార్తలు వచ్చిన సమయంలో ఈ ఆరోపణలు జరగడం గమనార్హం. ఏమైనా ఇండియామీదుగా ఆయుధాల ఎగుమతి జరగనివ్వబోమని శ్రీ దినేష్‌సింగ్ హామీనిచ్చిన తర్వాత ఈ చర్చ ముగిసింది.

తెలంగాణాకు పార్లమెంటరీ కమిటీ నియామకం సమస్య

కేంద్రం వైఖరిలో మార్పులేని సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8— తెలంగాణా సమస్య పరిశీలనకు పార్లమెంటరీ కమిటీని నియమించే అభిలషణీయం కాదన్న ప్రభుత్వ వైఖరిలో ఎట్టిమార్పులేదని తెలుస్తున్నది.

విన్న ఇక్కడ ప్రభాకరి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాంగ్రెసు ఎం. పి. లు మధ్య జరిగిన సమావేశంలో తెలంగాణా పరిస్థితిని గురించి ఇష్టాగోష్ఠిగా చర్చించడం జరిగింది.

సదస్సు తేదీన జరగనున్న ఉన్నతస్థాయి సమావేశం చర్చలు సత్ఫలితాల నివ్వగలవన్న ఆశాభావాన్ని ప్రభాకరి శ్రీమతి గాంధి వ్యక్తంచేశారు.

మహిళల హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 8—

తెలంగాణా ఉద్యమానికి ప్రజల సమర్థనలేదని ప్రకటిస్తున్నవారిని ఇద్దరు మహిళా ఎం.ఎల్.ఎ.లు శ్రీమతి ఎన్. విమలాదేవి, శ్రీమతి కె. కనకరత్నమ్మ (ఇద్దరు వరంగల్లుకు చెందినవారే) నేడొక ప్రకటన చేస్తూ హెచ్చరించారు. ఆ విధంగా తెలంగాణా ఉద్యమానికి ప్రజల అండదండలు కొరవడినట్టు ప్రకటన చేయడం, తమ్ముతాము మోసంచేసుకొనడంతోపాటు కేంద్ర ప్రభుత్వాన్ని కూడా పెడదారి పట్టించడమేనని వారు హెచ్చరించారు.

తెలంగాణా ఆందోళనలో తెలంగాణా ప్రజలలో అన్ని వర్గాలవారికి భాగస్వామ్యమున్నదని, తెలంగాణా సమస్యను పరిష్కారం చేసుకొనాలనిఅభిలషించే వారుతమవిషయాన్ని పరిగణన లోనికి తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రి వాంఛ అస్వతిహతం కాగలదనివారుసనేడొక సంయుక్త ప్రకటనలో వివరించారు.

తెలంగాణా ఉద్యమంలో పాల్గొంటున్న వారుకులను కార్యకర్తలను పెద్దఎత్తున అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.

ఉన్నతస్థాయి చర్చలద్వారా సమస్య పరిష్కారానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కృషిచేస్తున్న సమయంలో, ఈ విధముగా అరెస్టులు జరగడంవల్ల చర్చలకు సుహృద్భావ వాతావరణం ఏర్పడదోయని వారు ఆ ప్రకటనలో స్పష్టంచేశారు.

హైదరాబాద్ పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలని వారుకోరారు.

రక్షణల అమలులో ఆంధ్ర వాయువుల వైఫల్యం చెందిన కారణంగా, ప్రజలలో ప్రభుత్వం పట్ల విశ్వాసం సన్నగిల్లినదని, తెలంగాణా ప్రజలలో విశ్వాసం పరిరక్షణ, పునరుద్ధరింపజాలనిదే క్షిష్టమైన సమస్య అని వారు పేర్కొన్నారు.

ఇందుకు కార్యశీల పరిష్కారం అవసరమని తెలంగాణా ప్రాంతం సర్వతోముఖాభివృద్ధికి, ఉద్యోగావకాశాల కల్పనకు పంచాయితీ రక్షణలను అమలు చేయడానికి, రాష్ట్రాంగ సవరణ అవసరమని వారు సూచించారు.

ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘం

కార్యదర్శి ప్రకటన

తెలంగాణా సమస్యను న్యాయయుతంగా పరిష్కరించడానికి రాష్ట్రి ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం, తెలంగాణా వాసులు తీవ్రంగా కృషిచేస్తున్న ప్రస్తుత సమయంలో, సదస్సు జరవవలసిన అవసరం తమకు కానరావడంలేదని ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ టీచర్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ డి. సూర్యప్రకాశరావు, ప్రభుత్వ కళాశాల టీచర్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె.సి.జె.ఎస్. చలపతి విన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సదస్సు తేదీన ఏర్పాటుచేయు సంకల్పించిన సదస్సు రాజకీయాలతో కూడుకొన్నదని, దానివల్ల సమస్య పరిష్కారం కాకపోగా, అగ్నికి ఆజ్యంపోసినట్టు పరిస్థితి మరింతగా తీవ్రం కాగలదని, అందువల్ల తమ రెండు సంఘాలు ఆ సదస్సులో భాగస్వాములు కావని వారు పేర్కొన్నారు.

హైకోర్టుచే అమోస్ సతీమణి పిటిషన్ త్రోసివేత

హైదరాబాద్, ఏప్రిల్ 8— తెలంగాణా ఎన్.జి.ఓ.ల యూనియన్ నాయకుడు శ్రీ కె. ఎల్. అమోస్ సతీమణి శ్రీమతి అమోస్ తన భర్తను డిటెన్షన్‌లో వుంచడాన్ని ప్రశ్నిస్తూ దాఖలు చేసిన హేబియస్ కార్పస్ పిటిషన్‌ను నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తిరస్కరించింది.

కాంతి, భద్రతల నిరపేక్షణ కారణాలపై శ్రీ అమోస్‌ను డిటెన్షన్‌లో వుంచినట్టు అధికారులు ఒక వ్యక్తిడిటెన్షన్ క్రమం కారణాలను పేర్కొన్నప్పుడు కోర్టు ఆ వ్యవహారంలో జోక్యం చేసికొనజాలదని కోర్టు విర్ణయించింది.

రాష్ట్రి ప్రభుత్వానికిగాని, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద ఏర్పాటైన సలహా సంఘానికిగాని విజ్ఞప్తి చేసికొనడానికి అయనకు స్వేచ్ఛకలదని కూడా కోర్టు ప్రకటించింది

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ఒక బహిరంగసభలో మాట్లాడుతూ ప్రభుత్వ పదవులను నిర్వహిస్తున్న ద్రవిడ మున్నేత్ర కజగం సభ్యులు స్థానాలో పదవులను కలిగి వుండరాదనడం అదరణ సాధ్యంకాదని పేర్కొన్నట్టు వేలం వార్త

దుప్పరిపాలన, ముఠాతత్వం రాజకీయ అవినీతి

తెలంగాణా ఉద్యమానికి కారణమని శ్రీ సి. వి. కె. రావు విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, ఏప్రిల్ 8— ఇటీవల శాసనసభలో ప్రవేశపెట్టిన 'ఓట్ ఆన్ అకౌంట్' బడ్జెట్ అసమగ్రమైనదని, అందులో సంబేసు పథకాలు ఎమీలేవని శాసనసభ్యులు శ్రీ సి. వి. కె. రావు మొన్న ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభలో అన్నారు.

పరిపాలనలో వున్న పార్టీ రాష్ట్రాన్ని ఆర్థికమైన అరాచకత్వంలోకి త్రోసివేసిందని కూడా ఆయన విమర్శించారు.

ప్రత్యేకతెలంగాణా ఆందోళన విచ్ఛిన్నకర ఉద్యమమని, ఇది ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో తీవ్రంగా అల్లుకుపోయిన రాజకీయ అవినీతి, ముఠాతత్వం, దుప్పరిపాలన ఫలితం వలననే ఏర్పడిందని శ్రీ రావు విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ ఆర్థిక సమస్యలను అనర్థాలను ఎదుర్కొనడానికి సూచన వాయకత్వం అవసరమని ఆయన సూచించారు.

ఇప్పుడున్న ఏకపార్టీ ప్రభుత్వం రాజీనామా ఇవ్వాలని మిశ్రమ ప్రభుత్వం ఏర్పడాలని, అలా అయితే ఆంధ్రప్రదేశ్ ప్రజల విశ్వాసాన్ని చూరగొనడం, పటిష్టమైన పరిపాలన సాధ్యమని ఆయన సూచించారు.

ప్రజల విశ్వాసాన్ని సంపాదించలేని ఏ ప్రభుత్వం ప్రజలకు చేద చేయలేదని, ప్రజాస్వామ్యాన్ని నవ్వులాటబాలా కాకుండా అని చేయకూడదని ప్రతిపార్టీ గుర్తించాలని శ్రీ సి. వి. కె. రావు అన్నారు.

తన పదవిని అంటిపెట్టుకొని వుండడానికి ఆలోచనాపరులైన వర్గీయ శక్తులకు ఏవేవో చవుకదారు ఆశలను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చూపడం చాలా విచారకరమని శ్రీ సి.వి.కె. రావు విమర్శించారు.

కాకినాడ మండల జనసంఘం కార్యవర్గం ఎన్నిక

కాకినాడ, ఏప్రిల్ 8— కాకినాడ మండల జనసంఘం సర్వసభ్య సమావేశంలో మండల ఎన్నికలు జరిగాయి.

శ్రీ వడ్డమాని వెంకటరమణ అధ్యక్షులుగాను, శ్రీయుతులు ఎం. సుబ్బారావు, ఎస్. ఎస్. భద్రరాజు ఉపాధ్యక్షులుగాను, శ్రీ కృష్ణగోపాల్ బువాని కార్యదర్శిగాను, శ్రీయుతులు వి. శేషగిరిరావు, కల్లా నారాయణరావు సంయుక్త కార్యదర్శులుగాను, సేఠ్ లక్ష్మణదాస్ కోశాధికారిగాను ఎన్నికయారు.

ఎన్నికల ముందు మంత్రుల రాజీనామా

సూచనకు మంత్రి శ్రీ మీనన్ తిరస్కృతి

కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యులమధ్య వాగ్వివాదం చెలరేగిన కారణంగా లోకసభలో గందరగోళం

న్యూఢిల్లీ ఏప్రిల్ 8—

జనరల్ ఎన్నికలు స్వేచ్ఛగా, సక్రమంగా జరిగడానికి వీలుగా కేంద్రం, రాష్ట్రి ప్రభుత్వాలు కనీసం రెండు మాసాలు ముందుగా రాజీనామా చేయాలన్న సూచనను నేడు లోకసభలో న్యాయమంత్రి శ్రీ పి. గోవిందమీనన్ తిరస్కరించారు.

శ్రీ మీనన్ కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, కేంద్రానికి సంబంధించినంతవరకు రాజ్యాంగంలోని 74వ సూత్రం ప్రకారం రాష్ట్రపతికి సలహాలివ్వడానికి మంత్రివర్గం ఉనికిలోనే లేనిసమయం ఒక్కక్షణం కూడా వుండదనికి వీలులేదని పేర్కొన్నారు.

రాష్ట్రాల విషయంలో ఎన్నికలముందు ప్రభుత్వాలు రాజీనామాచేయడం వాంఛనీయమనిలేదా రాజ్యాంగ సమ్మతమని తాను భావించడంలేదని శ్రీ మీనన్ చెప్పారు.

రాజ్యాంగంలోని 356 వ సూత్రాన్ని వర్తింపజేయడానికి వీలైన సందర్భాలు ఉన్నప్పుడు మాత్రమే రాష్ట్రపతి పాలనను విధించవలసివుండడం అందుకు కారణమని ఆయన వివరించారు.

ప్రారంభంలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. పి. సి. నాయుడు ప్రశ్నలు అడిగిన తీరువల్ల, తర్వాత మంత్రి శ్రీ మీనన్ ఇచ్చిన విధంవల్ల ప్రతిపక్ష సభ్యులు తీవ్ర ఆక్షేపణలు తెలుపడంతో సభలో దాదాపు అరగంటసేపు గందరగోళం చెలరేగింది.

ఎన్నికలముందు రాజీనామాచేసే సమస్యపై రాష్ట్రాలలో అధికారంలోవున్న ప్రతిపక్షాలతో ప్రభుత్వం సంప్రతింపులు జరుపుతుందా అని ప్రశ్నిస్తూ, కేంద్ర ప్రభుత్వం బిహార్ నుంచి డబ్బు తీసికొని రాష్ట్రంలో కొన్ని ప్రాజెక్టులను స్థాపించడానికి లైసెన్సు లిచ్చినట్టు శ్రీ నాయుడు ఆరోపించగా సభలో వాగ్యుద్ధం ప్రారంభమైంది.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వాసుదేవన్ నాయర్ కోపావేశుడై, శ్రీ నాయుడు చేసిన వ్యాఖ్యల పట్ల తీవ్ర ఆక్షేపణ తెలిపాడు. పెటుబడిదారుల నుంచి డబ్బు తీసికొన్నది కాంగ్రెసు సంస్థయేనని, కాని, అది ఇతర పక్షాలను నిందిస్తున్నదని శ్రీ నాయర్ ప్రత్యారోపణచేశారు. ఆయన సహచరులు పెక్కుమంది కూడా కాంగ్రెసు సభ్యుని ఆరోపణపట్ల విరసన ప్రకటించారు.

అంతట శ్రీ నాయుడు మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులు కోపగించుకొనడాన్నిబట్టి అందులో ఏకోటంతకోణం వుండివుంటుందన్న అనుమానం కలుగుతున్నదన్నారు.

ఆ సమయంలో డిప్యూటీస్పీకర్ శ్రీ వాడిల్కర్ అవసరమైన వివరణలకోసం పోరాడని శ్రీ నాయుడుకు సలహాఇచ్చారు.

దేశంలో ప్రస్తుతం నెలకొనివున్న ప్రభుత్వవ్యవస్థలో జనరల్ ఎన్నికలకు ముందు మంత్రులు రాజీనామా చేయడం అవరణ సాధ్యంకాదని శ్రీ మీనన్ అదులు చెప్పారు.

శ్రీ లక్ష్మన్ సమేతంగా పెక్కుమంది సభ్యులు 'ఎందుకు కాదు' 'ఎందుకుకాదు' అని కేకలు పెట్టారు.

శ్రీ వాసుదేవన్‌నాయర్ మాట్లాడుతూ, ఎన్నికలకు రెండు మాసాలముందు ప్రభుత్వం రాజీనామా చేయాలన్న ప్రజాస్వామ్య భావాన్ని కాంగ్రెసు మంత్రి అంగీకరించ గలరని భావించడం అనూహ్యమన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని, మంత్రి పదవులను పార్టీ ప్రధానానికి దుర్వినియోగం చేయరాదన్న ప్రతిపాదననైనా కనీసం అమోదించగలరో లేదో తెలుపాలని ఆయన కోరారు. ప్రతిపాది జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు తన అధికారాన్ని పార్టీ ప్రయోజనాలకోసం దుర్వినియోగం చేస్తున్నదని శ్రీ నాయర్ ఆరోపించగా, అగ్రహోదగ్రులైన కాంగ్రెసు సభ్యులు "లేదు" "లేదు"అని కేకలు పెట్టారు.

తాము తగిన సాక్ష్యాధారాలను చూపించగలమని శ్రీ వాయు అన్నారు.

డి. ఎం. కె. పార్టీ నాయకుడు శ్రీ కె అందాయుగన్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధాన మిచ్చినప్పుడు వివిధ రాష్ట్రాల గౌరవ మర్యాదలను కాపాడాలని మంత్రిని కోరడంతో వివాదం సమసిపోయింది.

కేంద్ర—రాష్ట్రాల మధ్య సంబంధాలు బెడిసిపోకుండా వుండడానికి ఇట్టి పద్ధతులను అనుసరించాలని ఆయన సూచించారు.

బెర్లిన్‌లో ప్రపంచశాంతి సమావేశం

జూన్‌లో జరగగలదట

మద్రాసు, ఏప్రిల్ 8— తూర్పుజర్మనీ శాంతి సంఘం కార్యదర్శి శ్రీ ఫ్రిట్జ్ రాడిగ్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ, ప్రపంచ శాంతి సమావేశం బెర్లిన్‌లో వచ్చే జూన్‌లో జరగనున్నట్టు తెలియజేశారు.

ప్రపంచంలోని వివిధ దేశాలు పాలొన్నగల బెర్లిన్ శాంతిసభకు భారత ప్రతినిధి వర్గం హాజరైతే, జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ తన్నత హర్షించగలదని ఆయన అన్నారు.

యూరోషియన్ భద్రతను సాధించడం తమ శాంతి సంఘం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

'పబ్లిక్ పరీక్షలు వాయిదా వేయాలి'

విద్యార్థుల సమాఖ్య అధ్యక్షుని సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 8— తెలంగాణాలో అన్ని హైస్కూళ్ళలో పబ్లిక్ పరీక్షలను వాయిదా వేయాలని రాష్ట్రి విద్యార్థుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. మదాకర్‌రెడ్డి హైదరాబాద్ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. పద్మానంద్ నేడొక సంయుక్త ప్రకటనలో కోరారు.

దాదాపు మూడు నెలలపాటు స్కూల్స్‌ను మూసివేసిన తరువాత, పరీక్షలు నిలబెట్టిన పూర్తి చేయకుండానే పరీక్షలను నిర్వహించి విద్యార్థులవల్ల ప్రభుత్వం క్రూరంగా వ్యవహరించరాదని వారు ప్రకటనలో పేర్కొన్నారు.

కాంగ్రెసు ఎం. ఎల్. సి. శ్రీ రఘోత్తమరెడ్డి ప్రకటన

పాకిస్తాన్‌లో పారిశ్రామిక సంస్థలపై ప్రభుత్వం పర్యవేక్షణ

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ఎనిమిది మంది మిల్లు యజమానుల అరెస్టు

అనుమతి లేకుండా ఆయుధాలు కలిగివున్నందుకు కరాచీలో ప్రొవిన్షియల్ అసెంబ్లీ మాజీ సభ్యుని అరెస్టు

కరాచీ, ఏప్రిల్ 8—

పాకిస్తాన్‌లో మార్షల్ లా విధించక ముందుజరిగిన సమ్మెలో పాల్గొన్న కార్మికులపై ప్రతీకార చర్యలు గైకొంటున్నట్టు ఫిర్యాదులువచ్చిన ఫలితంగా నిన్నమొత్తం ఎనిమిది పారిశ్రామిక సంస్థల యజమానుల ప్రతినిధులను అరెస్టుచేశారు. వారిలో పశ్చిమ పాకిస్తాన్ మాజీ గవర్నర్ యూసఫ్ హారూన్‌కు చెందిన రెండు జౌళి మిల్లుల మేనేజ్‌మెంట్ అధికారులు కూడా వున్నారు.

నెల క్రితం మార్షల్ లా విధించకముందు కార్మికుల వత్తిడి మేరలో అంగీకరించిన కోర్కెలను అమలుచేయడానికి ఈ మిల్లుల యజమానులు నిరాకరించినట్టు తెలుస్తున్నది.

ఫ్యాక్టరీలో హడావుడిగా కార్మికుల సంఖ్య గురించి కట్టుదిట్టమైన పర్యవేక్షణను కొత్త ప్రెసిడెంట్ జనరల్ యాహ్యాఖాన్ ఏర్పాటు చేశారు.

కొత్తగా చేపట్టవున్న ఉద్యోగుల వివరాలు, తొలగించిన ఉద్యోగుల వివరాలను గురించి రోజువారీ నివేదికలను పంపవలసిందిగా మిల్లు యజమానులకు ఆదేశించారు.

అనుమతిలేకుండా, ఆయుధాలు, మందుగుండు సామగ్రి కలిగివున్నారన్న ఆరోపణపై వేరు పర్చిన పాకిస్తాన్ ప్రొవిన్షియల్ అసెంబ్లీ మాజీ సభ్యుడు మాలిక్ మీం హజాఖాన్‌ను కరాచీలో అరెస్టు చేశారు.

కరాచీలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలవద్ద, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల వద్ద పైనిక దళాల గస్తీపెట్టడం జరుగుతోంది. ఆఫీసులకు అలవాటుగా వస్తున్న ఉద్యోగులను, ఆఫీసులలోనికి వెళ్ళనీయడం లేదు.

నష్టమైన పారిశ్రామిక సంబంధాలను నిర్వహించవలసిన బాధ్యత యజమానులపైనను, కార్మికులపైనను వున్నదని, అందువల్ల నష్టమంగా వ్యవహరించాలని కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

విద్యార్థులకు ఫీజు రద్దు

విద్యా సంస్థల మూసివేయబడిన కాలానికి విద్యార్థుల నుంచి ఎట్టి దుసుమలూ చేయరాదని ఆదేశిస్తూ కూడా అన్ని యూనివర్సిటీలకు, విద్యాసంస్థలకు ఉత్తర్వులు జారీచేశారు.

జనరల్ యాహ్యాఖాన్‌కు ప్రధాని విల్సన్ సందేశం

రావల్పిండి ఏప్రిల్ 8— పాకిస్తాన్ పట్ల బ్రిటన్ సానుభూతి, స్నేహ, సంబంధాలు కొనసాగగలవని తెలియజేస్తూ బ్రిటిష్ ప్రధాని హెరాల్డు విల్సన్ పంపిన సందేశం పాకిస్తాన్ కొత్త ప్రెసిడెంట్ జనరల్ యాహ్యాఖాన్‌కు అందజేయడం జరిగింది.

ఆగ్నేయాసియాలో రాజకీయ సుస్థిరత

సింగపూర్ ప్రధానితో శ్రీ మురార్జీ చర్చలు

సింగపూర్, ఏప్రిల్ 8— ప్రస్తుతం ఇక్కడ పర్యటిస్తున్న ఇండియా ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న సింగపూర్ ప్రధాని లీకువాన్ యూతో చర్చలు జరిపారు. ఆగ్నేయాసియాలో సుస్థిరత, ఆగ్నేయాసియా ఆర్థికాభివృద్ధి కృషిలో ఇండియా పాత్రను గురించి ముఖ్యంగా ఉభయులు చర్చించినట్టు తెలుస్తున్నది.

రెండురోజుల అధికార పర్యటన నిమిత్తం శ్రీ మురార్జీ దేశాయ్ మొన్నరాత్రి ఇక్కడకు వచ్చారు.

చల్చలనుకోకుండా ఉభయులు సంతృప్తి వ్యక్తపరచారు. "సహృద్భావ పూర్వకంగా" తమ చర్చలు జరిగినట్టు వారు ప్రకటించారు.

ఇండియా, సింగపూర్‌లమధ్య ఎటువంటి సమస్య లేదనీ, శ్రీ మురార్జీ, శ్రీ లీకువాన్ యూతులు విస్తృతమైన అంశాలపై చర్చ పాగించుకున్నారనీ ఉభయదేశాల అధికార ప్రతినిధులు తరువాత తెలియజేశారు.

అసియా, ఆగ్నేయాసియాలలో పరిస్థితిపై ఉభయదేశాల అభిప్రాయాలను పరస్పరం తెలియపరచుకున్నట్టు శ్రీ మురార్జీ చెప్పారు.

ఇండియా అలీన విధానం గురించి శ్రీ మురార్జీ వివరించారు. ఆగ్నేయాసియాప్రాంతంలో ఎట్టి సైనిక ఒడంబడికలను ఇండియా అంగీకరించ లేదని కూడా ఆయన చెప్పారు.

ఆగ్నేయాసియా ప్రాంతంలో దేశాల రాజకీయ సుస్థిరతవల్ల ఇండియా ఆసక్తితో వున్నట్టు ఆయన వివరించారు. అయితే సైనిక ఒడంబడికలు ఏర్పరచుకోవడం మినహా, తక్కిన అన్ని విషయాలలోను ఆగ్నేయాసియా దేశాలకు ఇండియా పూర్తిగా సహకరించగలదని ఆయన చెప్పారు.

ఆగ్నేయాసియా ప్రాంతంలో ఇండియా ప్రముఖపాత్ర వహించాలని సింగపూర్ వాసులు అభిలషిస్తున్నట్టు శ్రీ మురార్జీ దేశాయ్ పత్రికా వర్గాలవారు తెలియజేశారు.

పోకరణం, పరిమిత రాజ్య స్థానపై ఇండియా అభ్యంతరం, కమ్యూనిజంగాని, లేదా ఇతర రాజకీయ సిద్ధాంతాన్నిగాని ఇండియా వ్యతిరేకించగలదని ఉపప్రధాని చెప్పారు.

వియత్నాం నుంచి సైన్యం ఉపసంహరణ

హనోయ్ సమ్మతించితే అమెరికా కూడా సిద్ధమేనని విదేశాంగమంత్రి రాజర్స్ ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 8—

వియత్నాం నుంచి ఎప్పుడైనా అమెరికా సిద్ధమేనని అయితే సైనిక దళాల ఉపసంహరణకు ఉత్తర వియత్నాం కూడా తన దళాలను ఉపసంహరించాలని అమెరికా విదేశాంగ మంత్రి విలియమ్ రాజర్స్ నిన్న స్పష్టం చేశారు.

వియత్నాం సమస్యపై ప్రెసిడెంట్ నిక్సన్ "శాంతి పథకాన్ని" రూపొందించారని, పథకం గురించి తాను ఆశాభావంతో వున్నానని అమెరికా విదేశాంగ మంత్రి అన్నారు.

వచ్చే నెలలో తాను వియత్నాం సందర్శించగలనని, మూడు వారాగు రోజులపైగానో వుండగలనని ఆయన అన్నారు.

వియత్నాం సమస్యపై కమ్యూనిస్టులతో రహస్యచర్చలు ఇప్పటికప్పుడే ప్రారంభమయి వుండవచ్చునని ఆయన సూచనప్రాయంగా వెల్లడించారు.

అమెరికా ఏకపక్షంగా తన సైనిక దళాలను వియత్నాం నుంచి ఉపసంహరించగలదనే వార్తలను ఆయన ఖండించారు.

వియత్నాం నుంచి ఉత్తర వియత్నాం కూడా సైనిక దళాలను ఉపసంహరించడానికి సమ్మతించిన పక్షంలో ఈ సమస్యపై చర్చలకు అమెరికా సిద్ధంగా వున్నదని ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

వియత్నాంలో శాంతిస్థాపన నిక్సన్ పథకం లక్ష్యమని ఆయన అన్నారు.

ఉభయపక్షాలు ఈ సంవత్సరంలో కొన్ని సైనిక దళాలను వియత్నాం యుద్ధ రంగం నుంచి ఉపసంహరించే అవకాశాలున్నట్టు ఆయన తెలిపారు.

ఉత్తర వియత్నాంలో రాజకీయ సమస్యలను చర్చించడానికి అమెరికాకు సమ్మతమేనని, అదే విధంగా సైగాన్ ప్రభుత్వం జాతీయ విముక్తి కి సంఘటనతో కూడా చర్చలకు సిద్ధమేనని ఆయన అన్నారు.

సైగాన్ ప్రతిపాదనలకు జాతీయ విముక్తి సంఘటన తిరస్కృతి

సైగాన్ ప్రభుత్వం ఇటీవల సూచించిన శాంతి ప్రతిపాదనలను జాతీయ విముక్తి సంఘటన తిరస్కరించింది.

శాంతిస్థాపన తర్వాత అంతర్జాతీయ పర్యవేక్షణకింద సాధారణ ఎన్నికల నిర్వహణకు సమ్మతించగలమని వియత్నాంగ్ కూడా ఆ ఎన్నికలలో పాల్గొన వచ్చునని సైగాన్ ప్రభుత్వం పారిస్ శాంతి సంప్రతింపుల ప్రతినిధివర్గ నాయకుడు ఫామ్‌డాంగ్ లాంగ్ ఇటీవల సూచించారు.

(1 వ పేజీ తరువాయి)

తున్న దౌర్జన్య చర్యలకు విద్యార్థులే బాధ్యులని ప్రస్తుతం చేస్తున్న ప్రత్యేక తెలంగాణా కోసం అందోళన చేస్తున్న విద్యార్థి నాయకుడు శ్రీ పుల్లారెడ్డి నేడు ఆరోపించారు.

నగరంలోని సంఘ విద్రోహ శక్తులను అరెస్టు చేయకపోవడంవల్ల ప్రజాభద్రతకు ప్రమాదం ఏర్పడిందని ఆయన తీవ్రంగా విమర్శించారు.

ఆందోళనపై దౌర్జన్యాలుగాని, లేదా వారి ఆస్తుల విధ్వంసానికిగాని దిగవలదని విద్యార్థులకు శ్రీ పుల్లారెడ్డి నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

"మన పోరాటం ప్రభుత్వవ్యతిరేకంగా జరుపుతున్నది. తెలంగాణాకు జరిగిన అన్యాయాలకు ప్రభుత్వం, నాయకులు బాధ్యులు. అంతేకాని ప్రజలుకాదు అని ఆయన వివరించారు.

రేపు ప్రారంభించనున్న మూకుమ్మడి సత్యాగ్రహం విషయమై ప్రస్తావించి అన్ని ప్రాంతాలలోను ప్రజలు విచేపపు టుత్తర్వులు సామూహికంగా ధిక్కరిస్తారు వారిని అరెస్టుచేసి జైలులో వేయడానికి రేపు కొత్త జైళ్లను ప్రభుత్వం తెరవవలసి వుంటుందని ఆయన అన్నారు

ఆర్. టి. సి. బస్సుకు నిప్పు

హైదరాబాద్, ఏప్రిల్ 8— నగరంలో నేటి ఉదయం ఒక ఆర్. టి. సి. బస్సుకు నిప్పు పెట్టడానికి ప్రత్యేక తెలంగాణా ఆందోళనకారుడు ప్రయత్నించాడు. దూదిని పెట్రోలులో ముంచి, బస్సు డీజిల్ టాంకుపై పెట్టి ప్రమాదకరమైన నిప్పు అంటించాడు. అయితే దానిని పోతున్న ఒక వ్యక్తి ధైర్యంతో మండుతున్న అదూదిని దూరంగా విసిరివేశాడు. ఫలితంగా బస్సు కు ఎట్టి నష్టం జరిగిన్నట్టు కనిపించలేదు. తప్పించడం జరిగింది.

మధ్యప్రదేశ్‌లోని నీముచ్‌లోగల కేంద్ర రిజర్వు పోలీసు దళం శిక్షణ కళాశాలలో శిక్షణార్థుల పెరేడ్‌ను సాయుధదళాల అధిపతి జనరల్ కుమారమంగళం తిలకించినప్పటి చిత్రం

ఇండియా, జపాన్‌ల ఆర్థిక సహకారం ఆవశ్యకత

జపాన్ పారిశ్రామిక ప్రతినిధి వర్గం నాయకుని వివరణ

టోక్యో, ఏప్రిల్ 8— ఇండియా, జపాన్ దేశాలమధ్య సహకారాన్ని మరింతగా పెంపొందించే నిమిత్తం ఇండియాపట్ల జపాన్ ఆర్థిక విధానాన్ని సమగ్రంగా పునః పరిశీలించడం అవసరమని గత నెలలో రెండు వారాలపాటు ఇండియాను సందర్శించిన జపాన్ పారిశ్రామిక ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ లోషియోడోకో తెలియజేశారు.

భవిష్యత్తులో ఆసియాలో ఇండియా, జపాన్‌ల మధ్య ఆర్థిక రాజకీయ సహకారం అవశ్యకతను గురించి శ్రీ డోకో నిన్న జపాన్ ప్రధానికి సమర్పించిన నివేదికలో పక్కాజేశాడు.

నేలం ఏప్రిల్ 8— మద్యనిషేధాన్ని రద్దుచేసే సంకల్పం తమిళనాడు ప్రభుత్వానికి లేదని ముఖ్యమంత్రి మొన్న ఇక్కడ ఎలికడులో అన్నారు.

ఈ విషయంపై కొన్ని పత్రికల వార్తను ఆయన ప్రస్తావించాడు.

మద్యనిషేధం విషయంలో స్వర్గీయ ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై, మహాత్మా గాంధి భావాలను తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తుందని ఆయన వివరించాడు.

అకాబా రేవు పట్టణంపై ఇజ్రాయెల్ విమానాల దాడి

సూయెజ్ కాల్వా ప్రాంతంలో కూడా శతఘ్ని కాల్పుల ప్రజ్వలన

టెల్ అవీవ్ వైఖరిపై అమెరికా విదేశాంగ మంత్రి విమర్శ

వాషింగ్టన్, ఏప్రిల్ 8—

జోర్డాన్‌కు చెందిన అకాబారేవు పట్టణంపై ఇజ్రాయెల్ విమానాలు నేటి ఉదయం దాడిచేశాయని అధికారరీత్యా ప్రకటించారు.

పశ్చిమ ఆసియా సంక్షోభంపై నాలుగు అగ్రరాజ్యాలసంప్రతింపులపట్ల ప్రతికూల వైఖరి అవలంబించినందుకు ఇజ్రాయెల్‌ను అమెరికా తీవ్రంగా హెచ్చరించింది.

అగ్రరాజ్యాలు రూపొందించే పథకాన్ని తిరస్కరించేముందు తీవ్రంగా ఆలోచించాలని కూడా ఇజ్రాయెల్‌ను అమెరికా హెచ్చరించింది.

అమెరికా విదేశాంగమంత్రి విలియమ్ రాజర్స్ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ పశ్చిమ ఆసియా ప్రాంతంలో సంక్షోభం పరిష్కారానికి అగ్రరాజ్యాలు ఎట్టి పథకం అయినా పశ్చిమపై రుద్దాలని భావించడం లేదని అయన స్పష్టంచేశారు.

న్యూయార్క్‌లో పశ్చిమ ఆసియా సమస్యపై జరుగుతున్న అగ్రరాజ్యాల సంప్రతింపులు ఎంతో ముఖ్యమైనవని ఆయన అన్నారు.

ఆ ప్రాంతంలోని దేశాలు ఏదో ఒక విధమైన శాశ్వత పరిష్కారానికి రావడానికి తమ వలుకుబడిని వినియోగించడం అగ్రరాజ్యాల సంప్రతింపుల ఆశయమని ఆయన అన్నారు.

శాశ్వత పరిష్కారం లేనందున 20 సంవత్సరాలుగా పశ్చిమాసియాలో సంక్షోభం కొనసాగుతున్నదని ఆయన అన్నారు.

ఎప్పుడో ఒకప్పుడు ఇజ్రాయెల్, అరబ్ దేశాల మధ్య ప్రత్యక్ష సంప్రతింపులు జరగక తప్పదని కూడా ఆయన అన్నారు.

పశ్చిమ ఆసియాకు చెందిన దేశాలన్నీ శాంతియుతంగా జీవించడంవల్ల తమ ఆకాంక్షను వ్యక్తపరచాలని, ఇజ్రాయెల్‌ను గుర్తించాలని ఆయన అన్నారు.

భద్రతాసంఘానికి ఫిర్యాదులు

ఇటీవల సూయెజ్ కాల్వా ప్రాంతంలో జరిగిన సంఘర్షణపై పరస్పర నిందారోపణలతో ఇజ్రాయెల్, ఈజిప్టు దేశాల ప్రతినిధులు భద్రతా సంఘానికి లేఖలు వ్రాశారు.

ఇజ్రాయెల్ ముందుగా కాల్పులు జరపడంతో ఆ ప్రాంతంలోని తమ సైనికులు కూడా ఎదురుకాల్పులు జరపవలసి వచ్చిందని ఈజిప్టు ప్రతినిధి బ్రానినలేఖలో ఆరోపించాడు.

రెచ్చగొట్టే చర్యలు ఏమీ జరగకపోయినప్పటికి ఈజిప్ట్ దళాలు తమ స్థావరాలపై కాల్పులు జరిపాయని అందుచేత ఇజ్రాయెల్ ఎదురు కాల్పులు జరపవలసి వచ్చిందని ఇజ్రాయెల్ ప్రతినిధి బ్రానిన లేఖలో ఆరోపించాడు.

జోర్డాన్-ఇజ్రాయెల్ దళాలమధ్య కాల్పులు

కింగ్‌హుస్సేన్ వంతెన సమీపంలో జోర్డాన్, ఇజ్రాయెల్ దళాలమధ్య నిన్న కాల్పులు జరిగాయి.

ఉభయపక్షాలవైపున టాంకులు కూడా కాల్పులు జరిపాయి.

ఇజ్రాయెల్ కాల్పులు ప్రారంభించినట్టు జోర్డాన్ ఆరోపించింది.

అకాబా పట్టణంపై విమానదాడి

జోర్డాన్‌కుచెందిన అకాబా రేవు పట్టణంపై ఇజ్రాయెల్ జెట్‌విమానాలు నేడు దాడిచేశాయి.

అంతకు పూర్వం తమ భూభాగంలోని ఇలాత్ పట్టణంపై జోర్డాన్ స్థావరాల నుంచి రాకెట్ దాడి జరిగిందని ఇజ్రాయెల్ ఆరోపించింది.

"ఇజ్రాయెల్ విమానదారిలో ఒకధర్మ, మరొక ఇళ్ళు బాగా దెబ్బతిన్నాయి. మరొక 12 గృహాలు గోడలు కీటలువారాయి. ఒక పోలీసుస్టేషన్ గోడలుకూడా నీటలువారాయి" అని అమ్మాన్‌లో అధికార ప్రతినిధి తెలిపాడు.

ఇజ్రాయెల్ విమానదాడిలో ఎనిమిదిమంది పౌరులు కూడా మరణించారని. తొమ్మిది మంది గాయపడ్డారని అమ్మాన్‌లో అధికార ప్రతినిధి వెల్లడించాడు,

నేటి ఉదయం 5.30 గంటలకు ఇజ్రాయెల్ విమానదాడి జరిగింది. ఇజ్రాయెల్ విమానాలు రాకెట్స్ కూడా ప్రయోగించాయి.

సూయెజ్ కాల్వవద్ద శతఘ్ని కాల్పులు

ఇజ్రాయెల్, ఈజిప్టు దళాలమధ్య నేడు సూయెజ్ కాల్వా ప్రాంతంలో శతఘ్ని కాల్పులు జరిగాయి.

ఇజ్రాయెల్ పట్టణమైన ఇలాత్ పై జోర్డాన్ రాకెట్స్‌ను ప్రయోగించిన అనంతరం సూయెజ్ కాల్వా ప్రాంతంలో కూడా శతఘ్ని కాల్పులు ప్రారంభమయ్యాయి.

సిరియన్ ప్రెసిడెంట్ హెచ్చరిక

ఇజ్రాయెల్‌పై "భయంకర యుద్ధం" జరపడానికి తమ దేశం సిద్ధంగా వుందని సిరియా ప్రెసిడెంట్ డాక్టర్ నూరుద్దీన్ అటాసి ప్రకటించారు.

ఈ సందర్భంలో అభ్యుదయ అరబ్ రాజ్యాల సమైక్యత సాధనకు సిరియా కృషి చేస్తున్నదని అయన అన్నారు.

"అక్రమిత అరబ్ భూభాగాల విముక్తికోసం భయంకర యుద్ధం చేయడం మన ధ్యేయ ధర్మం" అని ఆయన అన్నారు.

ఇజ్రాయెల్‌తో యుద్ధం తప్పదని ఆయన అన్నారు.

ఇలాత్‌పై దాడిలో నష్టాలు

ఇలాత్ రేవు పట్టణంపై అరబ్ గెరిల్లాలు రాకెట్స్ ప్రయోగించడం ఇదే ప్రథమం. రాకెట్స్ హెచ్చుభాగం జాకీ స్థలాలలో ప్రవేశిస్తాయి.

ఎనిమిది మంది గాయపడ్డారని అధికార రీత్యా ప్రకటించారు. అయితే పెక్కు భవనాలకు, వాహనాలకు నష్టం వాటిల్లింది. నాలుగు నెలల పాప కంటికి దెబ్బ తగిలింది. పసిపాపకు ప్రత్యేక విమానంలో టెల్ అవీవ్‌కు చికిత్స నిమిత్తం పంపారు.

దాడి జరిగిన వెంటనే ఇజ్రాయెల్ విమానాలు ప్రతీకార చర్యగా దాడిజరిపి రాకెట్ ప్రయోగ కేంద్రాలను ధ్వంసం చేశాయి.

ఇలాత్ రేవుపట్టణం అకాబారేవు పట్టణానికి అయిదుమైళ్ళ దూరంలో వుంది.

దాదాపు 1600 కిలోమీటర్ల విస్తీర్ణంగల గుజరాత్ సముద్రతీరంలో మత్స్య పరిశ్రమను అభివృద్ధిపరచడానికి విశేషాధికారాలు కలవని రాష్ట్ర ఆర్థిక సహాయసంస్థ పరిశోధనలో వెల్లడైనట్లు కొచ్చిన్ వార్త.

పశ్చిమ ఆసియాపై అగ్రరాజ్యాల షరతులు

తమకు ఆత్మహత్యాసదృశమని ఇజ్రాయెల్ మంత్రి ప్రకటన

టెల్‌అవీవ్, ఏప్రిల్ 8— పశ్చిమ ఆసియా సంక్షోభ పరిష్కారానికి నాలుగు అగ్రరాజ్యాలు సూచించిన షరతులను అమోదించడం ఇజ్రాయెల్‌కు ఆత్మహత్యా సదృశం కాగలదని నిన్నరాత్రి రక్షణ మంత్రి జనరల్ మోషెదయన్ ఉద్ఘాటించారు.

మౌంట్ కార్మెల్ దక్షిణ పార్శ్వాన గల ఒక గ్రామంలో జరిగిన విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ అగ్రరాజ్యాల ప్రతిపాదనలను తాము తిరస్కరించగలమని జనరల్ దయన్ ప్రకటించారు.

ఈజిప్షియన్ దేశాలు సూయెజ్ కాల్వా నుంచి ఇజ్రాయెల్‌ను తొలగించ లేకపోయాయని, వచ్చే దేనవికి గాని, మరెప్పుడైనా గాని వారు అవమానపడతారని జనరల్ దయన్ వక్కాణించారు.

ఇజ్రాయెల్ నష్టాలు

అమ్మాన్, ఏప్రిల్ 8—ఉత్తర జోర్డాన్ లోయ ప్రాంతంలో మొన్న ఉదయం 25 నిమిషాలపాటు మరణహోమంతో, మోర్టార్ లతో జరిగిన పోరాటంలో జోర్డానియన్ సేనలు ఒక ఇజ్రాయెలీ సైనిక శిబిరాన్ని విధ్వంసం చేసినట్లు, మరొకదాన్ని నష్టపరిచినట్లు ఇక్కడి అధికారప్రతినిధి తెలియజేశారు.

నల్లరు ఇజ్రాయెల్ సైనికులు గాయపడినమో, మరణించడమో జరిగినట్టు కూడా ఆయన చెప్పారు.

తెలంగాణా సమస్య

"త్యాగశీలంతో నాయకులు వ్యవహరించడం అవసరం"

లేనిపక్షంలో రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి ఏర్పడబోదని ఢిల్లీ వర్గాల భావన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, ఏప్రిల్ 8—

పక్షాల త్యాగ శీలతతో రాష్ట్రంలోని ప్రజా బాహుళ్యం భావోద్రేకాలను సమసింప జేయడానికి తీవ్ర కృషి జరగని పక్షంలో ఆంధ్రప్రదేశ్ లోఆందోళన పరిస్థితి సద్దుమణగడం కష్టతరమని ఢిల్లీ వర్గాలవారు భావిస్తున్నారు.

తెలంగాణా నాయకులు తమ ప్రత్యేక రాష్ట్రకోర్కెను పరిమించినట్టయితే పరిస్థితి చక్కబడిగలదని కూడా వారు భావిస్తున్నారు

ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోర్కెను అమోదించినపక్షంలో అదేవిధంగా చిన్న చిన్న రాష్ట్రాల ఏర్పాటును దేశంలోని ఇతర ప్రాంతాలవారుకూడా కోరే ప్రమాదమున్నదని వారు భావిస్తున్నారు.

తెలంగాణాలో ఆందోళన క్రమేణ ముఖ్యమంత్రి పైపుకు మరలుతున్నదని అన్ని రాజకీయ పక్షాలవారు ఇప్పుడు ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని కోరుతున్నారేకాకుండా ఢిల్లీ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

ఏదోవిధంగా సంక్షోభం తొలగిపోయి పోట్లాడుతున్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి అధికారంలో కొనసాగితే అది ప్రధాని కి సంతోషకరమైన కాదని కూడా భావిస్తున్నారు.

నిరశనదీక్షలు

ఖమ్మం, ఏప్రిల్ 8— తెలంగాణా ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. అప్పారావు అమోదను వెంటనే విడుదల చేయాలని కోరుతూ తెలంగాణా [illegible] పారిశ్రామికవేత్త [illegible] ఆమరణ నిరశన దీక్షలు మొన్న ప్రారంభించారు.

[illegible] అధ్యక్షులు [illegible] పాల్గొన్నారు.

లైసెన్సింగ్ విధానం వలన భాగ్యవంతులైనమంత్రులు

పేర్లు బయట పెట్టవలసిందని లోకసభలో ప్రతిపక్ష సభ్యులకు మంత్రి శ్రీ ఫకరుద్దీన్ సవాల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8—

పారిశ్రామిక లైసెన్సులు ఇవ్వడంద్వారా ధనం సంపాదించిన మంత్రులు, కార్యదర్శుల పేర్లను బయటపెట్టవలసిందని పారిశ్రామికశాఖ మంత్రి శ్రీ ఫకరుద్దీన్ అలీఅహ్మద్ నేడు లోకసభలో ప్రతిపక్ష సభ్యులను సవాల్ చేశారు.

జన సంఘం ఎక్షసభ్యుడు శ్రీ కె. ఎల్. గుప్తా జనరల్‌గా చేసిన ఆరోపణలకు శ్రీ అహ్మద్ తీవ్ర అభ్యంతరం చెప్పి చెప్పగల ధైర్యం ఉంటే వ్యక్తుల పేర్లు చెప్పవలసిందని కోరారు.

అనేక మంది ప్రతిపక్ష సభ్యులు లేచి నిలబడి మంత్రివైపు శేకలు వేస్తూండగా, ఎన్నో తరాల సమయం అయిపోయింది దయచేసి స్పీకర్ శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ తరువాత అంశాన్ని చర్చకు తీసుకున్నారు.

లైసెన్సులు ఇవ్వడంలో కొద్దిమంది పారిశ్రామికవేత్తలు, కార్యదర్శులు, మంత్రులు కుమ్మకుచేశారని శ్రీ గుప్తా దెప్పి అటువంటి కేసులను పరిశీలించమని పారిశ్రామిక లైసెన్సింగ్ విధాన పరిశీలన కమిటీని కోరుతానా అని ప్రశ్నించారు.

భాగ్యవంతులు కావడానికి కొంతమంది మంత్రులకు, అధికారులకు పారిశ్రామిక వేత్తలకు మాత్రం తోడ్పడిన ప్రస్తుతలైసెన్సింగ్ విధానాన్ని రద్దు చేస్తారా అని శ్రీ గుప్తా ప్రశ్నించారు.

ఆ విధానం విఫలమైందన్న వాదనను శ్రీ అహ్మద్ నిరాకరించి. దేశంలో పారిశ్రామికీకరణకు, కొంతవరకు ప్రాంతాల అసమానతల తొలగింపుకు ఆ విధానం తోడ్పడిందని మంత్రి చెప్పారు. కమిటీ నివేదిక అందిన తరువాతనే ఆ విధానం మార్పే విషయం పరిశీలించడం జరుగుతుందనికూడా చెప్పారు.

మంత్రి ప్రకటనకు కాంగ్రెస్ పక్ష సభ్యులు హర్షధ్వనాలు చేయగా, ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకత తెలియజేశారు.

రైలు ఇంజనుతో ప్రయాణీకుల బస్సుడీ

చాయ్‌బాసా సమీపంలో దుస్సంఘటన. ముగ్గురి మృతి

చాయ్‌బాసా, ఏప్రిల్ 8— ఇక్కడకు సుమారు 26కిలో మీటర్ల దూరంలో ఉన్న ఇలిరారా గ్రామంవద్ద రైల్వే క్రాసింగ్‌వద్ద నిన్న రైల్వే ఇంజనును ఎయిర్‌వేటు ప్యాసెంజరు బస్సు ఢీకొనడం మూలంగా ముగ్గురు వ్యక్తులు చనిపోయారు. మరియాభై మంది గాయపడ్డారు.

గాయపడినవారిని చాయ్‌బాసా సాదర్ ఆస్పత్రికి చేర్చారు.

స్వయంగా బస్సు నడిపి ప్రారంభోత్సవం చేసిన కేరళ మంత్రి

కాలికట్, ఏప్రిల్ 8— రెండు గ్రామాల మధ్య బస్సు సర్వీసుకు ప్రారంభోత్సవం చేయవలసిందని ఒక కేరళ మంత్రిని కోరగా అయిదు మైళ్ళు అయినే స్వయంగా బస్సును నడిపారు.

కేరళ ఆరోగ్య మంత్రి శ్రీ ఆర్. బి. విల్సింగ్టన్ డ్రైవరు సీటును ఆక్రమించి స్వయంగా నడిపారు.

ఆ బస్సులో విలేకరులు, ప్రయాణీకులు, పబ్లిక్ వర్క్స్ మంత్రి కూడా వున్నారు.

ఒంగోలు కళాశాల అధ్యాపకుల నిరాహారదీక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, ఏప్రిల్ 8—స్థానిక సి. ఎస్. ఆర్. శర్మ కళాశాల అధ్యాపకులు 48 మంది అనగా అందరు తమకు కళాశాల పాలక వర్గం సకాలంలో వేతనాలను చెల్లించడం లేదనీ, వేతనాలు సకాలంలో ఇవ్వగల వరెనని కోరుతూ మొన్న నిరాహారదీక్ష చేశారు.

14 వ తేదీ నాటికి తమ డిమాండ్లను, ప్రాటెంటుపరచడాను, జీతంతీసుకుచెలించడం జరుపక తమ కోర్కెలను సాధించేవరకు నిరాహారదీక్ష చేయనున్నట్టు పాలకవర్గం వారికి నోటీసు ఇచ్చినట్టు తెలిసినది.

కృష్ణాజిల్లా నుంచి 1.5 లక్షల టన్నుల బియ్యం తరలింపు

రెండవ పంట లక్ష్యంగా రెవిన్యూబోర్డు నిర్ణయం

బందరు, ఏప్రిల్ 8— కృష్ణాజిల్లా వెలువలకు మేనుంచి నవంబర్ నెం పరిజిలెండర వంట బియ్యం తరలింపులక్ష్యం 1.5 లక్షల టన్నులుగా ప్రదేశ్ రెవిన్యూబోర్డు అర్థయింపబడినట్టు స్థానిక పౌరసరఫరాల అధికారులు తెలియజేశారు.

ఉత్పత్తిదారుల నుంచి ధాన్యంలెవీపరకరణ నిమిత్తం తక్షణమే ఆర్డాంట్లు రూపొందించవలసిందిగా రెవిన్యూ అధికారులకు ఆదేశాలు జారీచేయబడ్డాయి

రైల్వే అధికారుల "సంతితల్లి ప్రేమ"

విజయవాడ డివిజన్ కమర్షియల్ ఉద్యోగుల నిరసన

విజయవాడ, ఏప్రిల్ 8— రైల్వే అధికారుల "సానుభూతిహీనధర్మ"పట్ల నిన్న ఇక్కడ జరిగిన అఖిలభారత రైల్వే కమర్షియల్ శాఖోద్యోగుల సంఘం విజయవాడ డివిజన్ కార్యవర్గ సమావేశంలో విచారం వెలిబుచ్చారు.

అన్ని స్థాయిలలోను ప్రమోషన్లు ఇంటి విషయాలలో అధికారుల చర్యవల్ల వారు నిరసన తెలియజేశారు. సర్వీసులో వున్న ఉద్యోగుల భవిష్యత్తును ఇందు మూలంగా దెబ్బతగులుతుందని కార్యవర్గం భావించింది. అటువంటి అక్రమ చర్యను చేసిన అధికారులను గుర్తించి పొందిన కార్మికులు సమర్పించండుకు తమ విచారాన్ని కూడా కార్యవర్గం వ్యక్తపరచింది.

సమావేశానికి అధ్యక్షులు శ్రీ ఎస్. పాండురంగారావు అధ్యక్షత వహించారు. సమావేశంలో కార్యవర్గ సభ్యులే కాకుండా అనేకమంది కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

ఇరవై తరగతుల ఉద్యోగులతో సమానంగా కమర్షియల్ ఉద్యోగులను చూడకుండా నిరసనలు, ధోరణిలో వ్యవహరిస్తున్నందున విచారం వ్యక్తపరచింది. న్యాయం, సమానత సంపాదించే దుకు కోర్టులు వెళ్ళాలని కూడా కార్యవర్గం నిర్ణయించింది.

పరీక్షిత ప్రకటన

WANTED

N. B. G. R High School, RAJAHMUNDRY-2.

Applications with full particulars from fully qualified and experienced candidates to serve as headmaster from 1969-70 of this residential biassed high school, are received by the correspondent for fifteen days from the date of this advertisement. Candidate are requested to extend copies of their applications to the District Educational Officer. Kakinada.

ఢిల్లీ చర్చలకు రఘురామయ్య, సంజీవయ్యలకు ప్రధాని పిలుపు

తెలంగాణా పరిస్థితిపై కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం చర్చ

మరికొంతమంది కాంగ్రెసు వాదులను కూడా ఆహ్వానించాలని శ్రీ పి. వెంకటసుబ్బయ్యసూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7— తెలంగాణా సమస్యపై ఏప్రిల్ పదవ తేదీన తాను ఇక్కడ ఏర్పాటు చేస్తున్న సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి శ్రీ రఘురామయ్య, శ్రీ సంజీవయ్యలను కూడా ఆహ్వానించారు.

తెలంగాణా సమస్య పరిష్కారానికి ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నేడు అభినందించింది.

పార్టీ కార్యవర్గం సమావేశంలో ఈసమస్యను ప్రస్తావించిన పార్టీ కార్యదర్శి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య పదవ తేదీ సమావేశానికి మరికొంతమంది కాంగ్రెసు వాదులను కూడా ఆహ్వానించాలని సూచించారు. ఈ సూచనను ఎవరీ వ్యతిరేకించడానికి ప్రధాని అంగీకరించినట్టు తెలుస్తున్నది.

కార్యవర్గం తెలంగాణా సభ్యుల అభిప్రాయాలను తెలుసుకోవాలని మరొక సభ్యుడు సూచించగా, ఈ సమస్య రెండు పక్షాలకు సంబంధించినట్టివని ప్రధాని చెప్పినట్టు తెలుస్తున్నది. ఈ సమస్యపై కాంగ్రెసు వాదులలో కూడా చీలిక కలదని ఆమె చెప్పినట్టు తెలుస్తున్నది.

పరస్పరమైన చర్చ జరగాలంటే రెండు పక్షాలవారు సమావేశానికి హాజరు కావాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పినట్టు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన

రిపబ్లికన్ పార్టీ సూచన

బొంబాయి, ఏప్రిల్ 7 — ఆంధ్రప్రదేశ్‌లో జీజీస్తున్న శాంతి భద్రతలను కాపాడడానికి, మామూలు పరిస్థితులను తిరిగి నెలకొల్పడానికి వీలుగా రాష్ట్రపతి పాలన విధించాలని రిపబ్లికన్‌పార్టీ జాతీయ కార్యవర్గం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

కార్యవర్గం ఒక తీర్మానం చేస్తూ తెలంగాణా సమస్యల పరిష్కారానికు ఉన్నత స్థాయి సంప్రదింపు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిందిగా సూచించింది. అవసరమైన పక్షంలో ప్రత్యేక తెలంగాణాకు అనుమతించాలని కార్యవర్గం సూచించింది.

ప్రస్తుత పరిస్థితులలో స్కూలు పరీక్షలు

విజ్ఞతకాబోదని ఉపాధ్యాయుల సమాఖ్య ప్యాట్రన్ శ్రీ పి. శేషయ్య ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7— విద్యార్థులు హాయిగా కాలక్షేపం చేస్తూ ఉన్న ఈ తరుణంలో ఇంటర్ పరీక్షలు నిర్వహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం "అవివేకపూరితమైనదనీ" ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయుల సమాఖ్య ప్యాట్రన్ శ్రీ పి. శేషయ్య వర్ణించారు.

ఒక ప్రకటన చేస్తూ ప్రస్తుతం పరిస్థితులు అలా స్థాయిలో వున్నట్టు శ్రీ శేషయ్య పేర్కొన్నారు.

ప్రభుత్వం పరీక్షలు నిర్వహించాలనే నిర్ణయించిన పక్షంలో తీవ్ర గందరగోళం ఏర్పడి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మధ్య వైమనస్యాలు చెడిపోయే ప్రమాదం వున్నదని అయన హెచ్చరించారు.

తెలంగాణాలో కాలేజీలలోనైనా స్కూళ్ళలో కూడా పరీక్షలు వాయిదా వేయాలని అయన కోరారు.

బకాయిల మూలంగా సహకార సంస్థల కృషికి అంతరాయం

కేంద్ర మంత్రిత్వశాఖ సహకార విభాగం వార్షిక నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7— స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాలను సంబంధించిన బకాయిలు సహకార సంస్థల పురోగతికి అత్యంతరంగా పరిణమించినట్టు కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ సహకార విభాగం వార్షిక నివేదికలో వెల్లడైనది.

బకాయిలు ప్రాథమిక స్థాయిలో 30 శాతం వరకు వుండి సహకార సంస్థల ఋణవిధానాల సక్రమ నిర్వహణకు అవరోధంగా పరిణమించినట్టు నివేదిక తెలుపుతున్నది.

అయితే మొత్తం బకాయిలో కొట్టివేత తగ్గుదల కనబడినట్టు నివేదిక వెల్లడిస్తున్నది. 1966-67 లో 100.15 కోట్ల బకాయిలు వుండగా 1967-68 లో 156.75 కోట్లు మాత్రమే వున్నట్టు నివేదిక వివరిస్తున్నది.

ఒకసారి ఋణంగా ఇవ్వబడ్డ సదుపాయానికి తిరిగి పన్నేసి తప్పనిసరి ఋణపరిశీలనల ఉద్యమం సక్రమంగా జరిగినది నివేదిక తెలుపుతున్నది.

గుంటూరు సమీపాన లారీ ప్రమాదం

ఇద్దరి దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 7 — ఇక్కడకు నాలుగు మైళ్ళ దూరంలో చిలకలూరిపేట రోడ్డుపై నేడు జరిగిన లారీ ప్రమాదంలో ఇద్దరు మరణించారు.

లారీ చెట్టుకు ఢీకొన్నదని పోలీసు అధికారులు చెబుతున్నారు.

మరణించిన వారిలో వాడ్లు లాలూ కోండపాటూరు మున్సిపల్ కూడా వున్నారు.

"బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం రాజీనామా చేయాలి"

ప్రధానికి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు నాయకుల మెమొరాండం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7— ప్రజా విశ్వాసం ముఖ్యంగా తెలంగాణా ప్రాంతం ప్రజల విశ్వాసం కోల్పోయిన బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు నాయకుల ప్రతినిధివర్గం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి ఒక మెమొరాండం సమర్పించింది.

తెలంగాణా రక్షణలను పటిష్టం చేయడానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలని కేంద్రం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలంగాణా హక్కుల రక్షణకు కొన్ని చర్యలను రూపొందించాలని వారు ఆ మెమొరాండంలో కోరారు.

ఈ విషయంలో ఎట్టి జాప్యం జరిగినా తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుందని హెచ్చరించారు.

ఈ ప్రతినిధి వర్గంలో ఈ క్రింది వారు వున్నారు: శ్రీయుతులు ఎన్. రాజశేఖరరెడ్డి, రావి నారాయణరెడ్డి, వై. వి. కృష్ణారావు, ఎస్. గిరిప్రసాద్, మగ్దూం మొహియుద్దీన్, డాక్టర్ రాజబహదూర్ గౌడ్.

తెలంగాణా సమస్యకు పరిష్కార మార్గం

ఢిల్లీ చర్చలలో కనుగొనగలమని ప్రధాని ఆశాభావం

న్యూఢిల్లీ ఏప్రిల్ 7— గురువారం జరగనున్న ఉన్నతస్థాయి సమావేశంలో తెలంగాణా సమస్యకు పరిష్కారం కుదరవచ్చునన్న ఆశాభావాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు వ్యక్తంచేశారు.

తనకు మెమొరాండం సమర్పించిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు ప్రతినిధివర్గం వారితో మాట్లాడుతూ ఆమె పై విధంగా చెప్పారు.

సికింద్రాబాద్‌లో ప్రింటింగ్ ప్రెస్ దగ్ధం

తెలంగాణా ఆందోళనకారుల చర్య

హైదరాబాద్, ఏప్రిల్ 8— నేటి రాత్రి తెలంగాణా ప్రదర్శకులు ఒక ముద్రణాలయానికి, స్టేషనరీ ఏజన్సీకి నిప్పు పెట్టారు.

ఈ ఏజన్సీ స్థానిక లంగ్లా, ఆంధ్ర దినపత్రికలు "దక్కన్ క్రానికల్", "ఆంధ్రభూమి" యజమానులకు చెందినవి.

నష్టాన్నిగురించి ఇంకా పూర్తి వివరాలు అందలేదు. అగ్నిమాపక దళం వెనువెంటనే అక్కడికివెళ్ళి, మంటలను ఆర్పివేశారు.

నికింద్రాబాద్ నివాసులలో బోయినపల్లి వద్ద మరొక ఆర్. టి. సి. బస్సుకు ప్రదర్శకులు నిప్పు అంటించారు.

నాలుగవ తరగతి ఉద్యోగాలకు నియామకం

జిల్లా కలెక్టర్లకు అధికారాలు ఇస్తూ ప్రభుత్వం ఉత్తరువు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7 — నాలుగవ తరగతి ఉద్యోగాలకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా కాకుండా జరిపే పద్ధతిని ఉపసంహరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలకు సెలక్షన్ అధికారులుగా జిల్లా కలెక్టర్లను నియమించింది.

సబార్డినేట్ సర్వీసులలోని కొన్ని తరహా ఉద్యోగాలకు ఇదివరకు వున్నట్టు 25 శాతం కాక 28 సంవత్సరాలుగా గరిష్ఠవయోపరిమితిని నిర్ణయిస్తూ ప్రభుత్వం పరిమితిని చేసింది. ఈ వయోపరిమితి నిబంధన ఏప్రిల్ రెండు నుంచి అమలులోనికి వచ్చింది.

ఏప్రిల్ మూడవ తేదీన ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తరువు వెంటనే అమలులోనికి వచ్చింది. ఈ ఉత్తరువు ప్రకారం లోయర్ డివిజన్ క్లార్కులు, టైపిస్టు, షార్ట్ టైపిస్టు, లైబ్రేరియన్స్, అసిస్టెంట్ లైబ్రేరియన్స్, క్యాషియర్స్, పెక్రిటేరియట్ క్లర్కులతో సహా నాలుగవ తరగతి ఉద్యోగుల నియామకానికి సంబంధించి మారువివధానం రూపొందించబడింది. డిపార్టుమెంట్స్ హెడ్ కార్యాలయాలు, సెక్రిటేరియట్, డిపార్టుమెంట్స్ కార్యాలయాలలోను, వ్యాయ మంత్రిత్వ శాఖల సర్వీసులలో ఉద్యోగాలు తప్ప మిగిలినవాటికే ఈ నిబంధన వర్తిస్తుంది.

ఆయా జిల్లాలకు చెందిన ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజులు నిర్ణీత పారాలతో అర్హత్థులనుంచి దరఖాస్తులను స్వీకరించి జిల్లా కలెక్టర్లకు అందజేస్తాయి. కలెక్టర్లు మౌఖిక పరీక్ష జరిపిన అనంతరం అభ్యర్థులను సెలక్ట్ చేసి, ఆ జాబితాను ఆయా అధికారులకు తెలియజేస్తారు.

తెలంగాణా వ్యవసాయ పట్టభద్రుల సంఘం సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 8— సర్వీసుల సమైక్యతవలన సెక్రటేరియట్ సీనియారిటీ ప్రాతిపదికపై ప్రమోషన్లు ఇతర అంశాలపై, సమష్టి ఎడ్యుకేషన్ కాలేజీల తయారీ వంటి విషయాలపై తెలంగాణా అగ్రికల్చరల్ అసిస్టెంట్స్ ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి చర్చించే నిమిత్తం తెలంగాణా వ్యవసాయ పట్టభద్రుల సంఘం సమావేశం ఇక్కడ జరిగింది.

చర్చలలో కొమ్మిది జిల్లాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణా అగ్రికల్చరల్ అసిస్టెంట్స్ ఇబ్బందులకు సంబంధించిన సమస్యల విషయంలో రాష్ట్ర, కేంద్ర సహా సంఘాలకు ప్రభుత్వంతో సంప్రతింపులు సాగించడానికి ఒక కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది.

కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికయారు:

శ్రీ వి. రామచంద్రారెడ్డి (అధ్యక్షులు). శ్రీ సి. వెంకటేశ్వరరావు (కార్యదర్శి). శ్రీయుతులు పట్టాభి రామిరెడ్డి, ఎస్. వెంకటరెడ్డి, ఎం. ఆనందరెడ్డి (సభ్యులు).

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆఫీసుపై ప్రదర్శకుల దాడి

టెలిప్రింటర్ ధ్వంసం : ఫైళ్ళ దగ్ధం

హైదరాబాద్, ఏప్రిల్ 7— 30 మంది ప్రదర్శకులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో కార్యాలయంపై దాడిచేసి టెలిప్రింటర్‌ను నగులగొట్టి కొన్ని ఫైళ్ళను తగులబెట్టారు.

సిబ్బంది మంటలను ఆర్పివేశారు.

ప్రదర్శకులు విద్యార్థులనే వేరనీ, నలుపు వ్యతిరేక శక్తులనే కనబడుతున్నారనీ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ శ్రీ సుబ్బన్న వత్రికా విలేకరులతో చెప్పారు.

ఈ ఏజన్సీ స్థానిక లంగ్లా, ఆంధ్ర దినపత్రికలు "దక్కన్ క్రానికల్", "ఆంధ్రభూమి" యజమానులకు చెందినవి.

నష్టాన్నిగురించి ఇంకా పూర్తి వివరాలు అందలేదు. అగ్నిమాపక దళం వెనువెంటనే అక్కడికివెళ్ళి, మంటలను ఆర్పివేశారు.

నికింద్రాబాద్ నివాసులలో బోయినపల్లి వద్ద మరొక ఆర్. టి. సి. బస్సుకు ప్రదర్శకులు నిప్పు అంటించారు.

తన ప్రసంగాన్ని వక్రంగా చిత్రించారట

పూరీ శంకరాచార్య ఆరోపణ

విజయవాడ, ఏప్రిల్ 7— ప్రజల దృష్టిలో తనను అప్రతిష్టపాలు చేయడానికి కొందరు "స్వార్థపరులు" అస్పృశ్యతపై తన మాటను వక్రంగా చిత్రించారని పూరీ శంకరాచార్య ఆరోపించారు.

తాను గోవధ వ్యతిరేక ఉద్యమం తిరిగి ప్రారంభించడానికి ప్రయత్నిస్తున్న సమయంలో కొందరు స్వార్థపరులు ఈ విషయానికి అనవసరమైన ప్రచారమిచ్చారు.

పాట్నాలో జరిగిన యదార్థ విషయాలను బయటపెట్టడానికి ప్రకటన చేస్తున్నానని పేర్కొంటూ అయన "జాగృతి" వత్రిక ద్వారా నిన్న రాత్రి ఒక ప్రకటన చేశారు.

అస్పృశ్యతను గురించి ప్రస్తావించి తాను పాట్నాలో ఇది కేవలం వ్యక్తిగతమైన విషయమని చెప్పినట్టు అయన వివరించారు.

"ఇదివరకే కొన్ని కొన్ని సమయాలలో మనకు అత్యంత ఆప్తులైన వారినే "అస్పృశ్యులు"గా పరిగణిస్తాం. హిందూ కుటుంబాలలో అస్పృశ్యత తండ్రి కొడుకుల మధ్య, తల్లి, కూతుళ్ళమధ్య సహజంగా పాటించబడదే ఒకానొక విధానం. అయితే దానికి సమాజపరంగా సమష్టి వ్యవహారమేమీలేదు. కులతత్వం అస్పృశ్యతకు పూర్తిగా భిన్నమైనట్టిది. అదే కులతత్వంలో అస్పృశ్యత వున్నది. అస్పృశ్యతను పాటించే ఈ హక్కును మనం కాదనలేము." అని శ్రీ శంకరాచార్య అన్నారు.

తెలంగాణాప్రాంతానికి చట్టబద్ధమైన రక్షణలు

రాష్ట్ర ఎస్. ఎస్. పి. పార్టీ కార్యదర్శి శ్రీ తుమ్మల చౌదరి ప్రకటన

విజయవాడ, ఏప్రిల్ 7— తెలంగాణా ప్రాంతానికి, ప్రజలకు కాంగ్రెస్ పాలకులు చేసిన అన్యాయాలకు ప్రత్యేక తెలంగాణా సరైన సమాధానం కాదని ఎస్. ఎస్. పి రాష్ట్రస్థాయిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ తుమ్మల చౌదరి ప్రకటించారు.

తెలంగాణా ప్రాంతానికి, రాయలసీమకు చట్టబద్ధమైన రక్షణలు కల్పించి సమైక్యతే ప్రాంతీయ వ్యత్యాసాల నిర్మూలనకు వీలుకలుగుతుందని అయన చెప్పారు.

తెలంగాణా ఆందోళనను అణచివేయడానికి ప్రభుత్వం అవలంబిస్తున్న దమన నిధానాలను అయన ఖండించారు.

ఏదవ తేదీ ఢిల్లీ సమావేశం వల్ల ఎట్టి ఫలితం వుండబోదని అయన చెప్పారు.

ప్రాంతీయ ప్రతిపత్తి కల్పించడానికి వీలుగా రాజ్యాంగం సవరణకు సత్వర చర్యలు గైకొనని పక్షంలో పోరాటం శక్తులకు పదును పెరిగి రాష్ట్ర విచ్ఛిత్తికి దారితీసే ప్రమాదం వున్నదని అయన హెచ్చరించారు.

ప్రస్తుతం వున్న వాస్తవ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికి ప్రయత్నిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తమంతతామే రాష్ట్ర విచ్ఛిత్తికి తోడ్పడుతున్న దేమోనని సందేహించక తప్పని స్థితి వున్నట్టు అయన చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని తొలగించడానికి రాష్ట్రంలోని ప్రజలందరూ ఒక్క త్రాటిపై నిలవాలని అయన కోరారు.

బోయినపల్లి వద్ద ఆర్. టి. సి. బస్సుకు నిప్పు

హైదరాబాద్, ఏప్రిల్ 8— నికింద్రాబాదు శివార్లలో వున్న బోయినపల్లి వద్ద ఒక ఆర్. టి. సి. బస్సుకు నిన్న ప్రత్యేక తెలంగాణా ఆందోళనకారులు నిప్పు పెట్టారు.

సహకార మంత్రి కారుపై రాళ్లు

రాష్ట్ర సహకార మంత్రి కారుపై నిన్న ప్రదర్శకులు రాళ్లు విసిరారు.

నికింద్రాబాద్‌లో కమర్షియల్ టాక్స్ ఆఫీసుపై దాడి

నికింద్రాబాదులోని కమర్షియల్ టాక్సు ఆఫీసుపై నిన్న రాత్రి తెలంగాణా ప్రదర్శకులు దాడిచేసి, కొన్ని రికార్డులకు, ఫర్నిచరుకు నిప్పు పెట్టారు.

అగ్నిమాపకదళం వారు వచ్చి వెంటనే మంటలను ఆదుపులోకితెచ్చారు.

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆఫీసర్‌పై దౌర్జన్యం

తెలంగాణా ఆందోళనకారులు నిన్న కేంద్ర ప్రభుత్వ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆఫీసుపై దాడి చేశారు. ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ శ్రీ సుబ్బన్న గదిలోకి ప్రదర్శకులు ప్రవేశించి, అయనను తీవ్రంగా కొట్టారు.

సుమారు 30 మంది ప్రదర్శకులు తమ ఆఫీసుపై దాడి చేసి రాళ్ళుదుర్వారిని అప్పటిలో తమకు అందిన ప్రతినిధులకు నిప్పు పెట్టారని శ్రీ సుబ్బన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆఫీసులో డ్యూటీలో వున్న 20 మంది వ్యక్తులు గది లోపలకు మూసివేసి ప్రాణాలను రక్షించుకున్నారని. తన సుగదినుంచి ప్రదర్శకులు తిప్పుకువచ్చి దౌర్జన్యం జరిపారని అయన ఫిర్యాదు చేశారు.

తన సూట్ కేసును కూడా ప్రదర్శకులు అపహరించారని, దానిలో రెండు వందల రూపాయల నగదు, ముఖ్యమైన అధికార పత్రాలు వున్నట్టు అయన ఫిర్యాదు చేశారు.

డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటన

తెలంగాణా సమస్య పరిశీలన నిమిత్తం వదవతేదీన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి సమావేశానికి తాను హాజరుకానున్నట్టు డాక్టర్ ఎం చెన్నారెడ్డి నిన్నరాత్రి ప్రకటించారు. తెలంగాణా ప్రజాసమితి సభ్యులు, కాంగ్రెసు వాదులు, శాసనసభ్యులు సమావేశం ముగిసిన సమ్మట శ్రీ చెన్నారెడ్డి ఈ ప్రకటన చేయడం జరిగింది

సమావేశంలో పాల్గొనడానికి ప్రధాని ఆహ్వానించిన వారందరు ఢిల్లీ చర్చకు చేసినట్టు కూడా అయన చెప్పారు.

"ఉన్నతస్థాయిచర్చలు హైదరాబాద్‌లో జరగాలి"

ప్రధాని శ్రీమతి గాంధికి శ్రీ పసల సూర్యచంద్రరావు విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 8— ఆంధ్రలో ప్రస్తుత పరిస్థితిపై ఢిల్లీలో ఉన్నతస్థాయి చర్చలు జరిపాలన్న నిర్ణయం సముచితమైనదని తెలుగునాడు శాంతి సమితి అధ్యక్షుడు శ్రీ పి. సూర్యచంద్రరావు (ఎం. ఎల్. సి) నేడు పేర్కొన్నారు.

అయితే ఆ సమావేశానికి ఆహ్వానించబడిన నాయకులలో అన్నిరకాల అభిప్రాయాలు కలవారిని ఆహ్వానించలేదని అయన అన్నారు.

ఉన్నతస్థాయి చర్చలను ఢిల్లీతో బాటు హైదరాబాదులో ఏర్పాటుచేయాలని లేకపోతే హైదరాబాద్‌లో ముందుగా సంప్రతింపులు జరిపినపక్షంలో చర్చలు ఫలప్రదంగా జరగగలవని శ్రీ సూర్యచంద్రరావు పేర్కొన్నారు.

రాష్ట్ర సమైక్యానికి తోడ్పడే వారందరినీ కేంద్ర నాయకులు కలుసుకోవాలని అయన సూచించారు. ఢిల్లీ చర్చలకు ఆహ్వానించబడిన నాయకులు ఒక పార్టీకి చెందిన వారు కావడం విచారకరమని అయన అన్నారు.

ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొనవలసిందిగా ఇంతర రాజకీయ పక్షాలవారిని, రాజకీయేతర సంస్థల ప్రతినిధులను కూడా ఆహ్వానించాలని అయన చెప్పారు.

రాష్ట్రంలో పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి ప్రధాని హోం మంత్రి హైదరాబాద్ రావాలని, పరిస్థితి పాయాలుగల వారితో సంప్రతింపులు జరపాలని అయన కోరారు.

చర్చలకు మరి కొంతమంది మాజీ మంత్రులను ఆహ్వానించాలని కొంతమంది స్వార్థపర రాజకీయ నాయకులు చేస్తున్న మాటన ప్రమాదకరమైనదని అయన అన్నారు. వారిని చర్చలకు ఆహ్వానించడం వల్ల ఎట్టి ప్రయోజనం వుండబోదని అయన చెప్పారు.

గతంలో సమస్యలను గందరగోళం పరచిన రాజకీయ నాయకులను ఆంధ్రప్రదేశ్ వంటి గొప్ప రాష్ట్రం భవిష్యత్తుపై నిర్ణయాలు గైకొనడానికి అనుమతించరాదని శ్రీ మార్కండేయచంద్రరావు సూచించారు.

ఈ అంశాలన్నింటిని పరిశీలించి ఉన్నత స్థాయి సమావేశం హైదరాబాద్‌లో జరిగేటట్టు చూడాలని అయన ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

సత్యాగ్రహులకు శ్రీ ఎస్. బి. గిరి నాయకత్వం

నిషేధాజ్ఞల ఉల్లంఘనకు ప్రజా సమితి సన్నాహాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 8— తెలంగాణా ప్రజాసమితి కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీ ఎస్. బి. గిరి రేపు సత్యాగ్రహం జరుపనున్న మొదటి బృందానికి నాయకత్వం వహిస్తారు.

హైదరాబాద్‌లో విధించిన నిషేధాజ్ఞల సర్కిల్, సుల్తాన్ బజార్, దిల్కుషా, స్నేక్‌పేరియట్, రాజభవన్, మలక్‌పేట, నారాయణ గుడ, పైరాబాద్, పనస్ నగర్‌లలను, నికింద్రాబాద్‌లో రాష్ట్రపతి రోడ్డు, మహాత్మా గాంధి రోడ్డులలోను విడివిడిగా ఉత్తర్వులు నుల్లంఘించాలని నిర్ణయించారు.

జర్నలిస్టు అరెస్టు

ఒక స్థానిక జర్నలిస్టు, ప్రజాసమితి కేంద్ర కమిటీ సభ్యుడు అయిన శ్రీ రఘు వీర రావును గురువారం అరెస్టు చేశారు.

మక్తాల్‌లో హర్తాళ్

సమితి అధ్యక్షులు శ్రీ నరసిరెడ్డిని అరెస్టు చేసినందుకు నిరసన సూచకంగా మక్తాల్ పట్టణంలో నేడు సంపూర్ణ హర్తాళ్ జరిపారు.

మెదక్‌లో సదస్సు

గత రాత్రి మెదక్‌లో జరిగిన ఒక సదస్సుకు విద్యార్థి నాయకుడు శ్రీ పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు. సదస్సును హైదరాబాద్ న్యాయవాది శ్రీ ఎ. రాజారెడ్డి ప్రారంభించారు. సదస్సుకు ప్రజలు అసంఖ్యాకంగా హాజరయ్యారు.

మద్రాసు, ఏప్రిల్ 7— పాట్నాలో ఇటీవల అస్పృశ్యతను సమర్థిస్తూ పూరీ శంకరాచార్య చేసిన ప్రకటనకు నిరసనగా మద్రాసు యువకులు నిన్న ఇక్కడ ఊరేగింపులు జరిపారు.

"చైనా కమ్యూనిస్టు మహాసభ తతంగం"

ఆంతరంగిక సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికి యత్నమని మాస్కో ఆరోపణ

హాంగ్‌కాంగ్, ఏప్రిల్ 9— తీవ్రమైన అంతరంగిక సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికి చైనా తొమ్మిదవ కమ్యూనిస్టు మహాసభను జరుపుతున్నట్టు మాస్కో రేడియో విమర్శించింది.

చైర్మన్ మావో జెడుంత్సుత్వాన్ని పరిరక్షించడానికి పార్టీ కాంగ్రెసును ఏర్పాటు చేసినట్టు కూడా మాస్కో రేడియో ఆరోపించింది

మొన్న ఒకటవతేదీన పీకింగ్‌లో ప్రారంభమయిన పార్టీ మహాసభ కార్యక్రమాలు అత్యంత రహస్యంగా కొనసాగుతున్నట్టు మాస్కో రేడియో పేర్కొన్నది.

పార్టీ వైస్-చైర్మన్ లిన్‌పియావో సమర్పించిన రాజకీయ నివేదిక గురించి చైనా ప్రజలలో హెచ్చుమందికి తెలియదని, మావో ప్రారంభ ఉపన్యాసం గురించి కూడా తెలియదని మాస్కో రేడియో పేర్కొన్నది.

రాజకీయాలలో ప్రజలు పాల్గొనడం గురించి ప్రచారం మాత్రం జరుగుతున్నదని మావో తన మార్గంతో వ్యవహారాలను నిర్వహిస్తారని మాస్కో రేడియో విమర్శించింది.

"ప్రజలు చేసేదల్లా జెండాలు వూపడం" వాతినేనని ఆ రేడియో ఆరోపించింది.

రష్యాకు హానికరంగా సినో-సోవియెట్ వివాదాన్ని అమెరికా వినియోగించుకోనాలని భావించడంలేదని అమెరికావిదేశాంగమంత్రి విలియమ్ రోజర్స్ నేడు స్పష్టం చేశారు.

కమ్యూనిస్టు చైనాతాను రష్యాతోను స్నేహసంబంధాలు పునరుద్ధరించడం అమెరికాకు ప్రయోజనకరమని అయన వత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు.

సినో-సోవియెట్ సరిహద్దు వివాదం ఆ రెండు దేశాలకు సంబంధించినదని అయన అన్నారు.

పార్టీల మార్పిడి నిరోధం సమస్య

లోకసభలో న్యాయశాఖ మంత్రి శ్రీ గోవిందమీనన్ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8— పార్లమెంటుకు లేక శాసనసభకు ఒక గుర్తుపై ఎన్నికైన వ్యక్తి; పార్టీ మార్పుగావచే తన స్థానం కోల్పోయేటట్టు చేయడం ద్వారానే రాజకీయ పార్టీల మార్పిడి సమస్య పరిష్కారమవుతుందని న్యాయశాఖమంత్రి శ్రీ ఎ. గోవిందమీనన్ నేడు లోకసభలో చెప్పారు.

పార్టీలుమార్పినవారిని శిక్షించుకున్న పార్టీలు గుర్తింపు రద్దు చేసే సూచనను ప్రభుత్వం పరిశీలిస్తుందా? అని శ్రీ మధులిమాయే అడిగిన ప్రశ్నకు సమాధానంయిస్తూ మంత్రి ఈ ప్రకటన చేశారు.

ఈ విషయం పార్టీల మార్పిడి కమిటీతో చర్చించడం జరిగిందని ఈ విషయంలో శ్రీ లిమాయేతో తాను ఏకీభవించలేనని మంత్రి చెప్పారు.

సినో-రష్యన్ సరిహద్దు వివాదం

సోవియెట్ వైఖరికి ఇండియా సమర్థన

లోకసభలో విదేశాంగ మంత్రి శ్రీ దినేష్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8— సినో-సోవియెట్ సరిహద్దు వివాదంలో రష్యా వైఖరిని ఇండియా బలపరుస్తున్నదని విదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు లోకసభలో చెప్పారు.

లోకసభలో రక్షణ శాఖ బడ్జెటు నిధులపై చర్చకు శ్రీ దినేష్‌సింగ్ సమాధానం చెబుతూ భారత సరిహద్దు చర్చలలో చైనా కవ్వింపు చర్యలకు, సోవియెట్ సరిహద్దులలో కవ్వింపు చర్యలకు సామ్యం కలదని అన్నారు.

చరిత్రాత్మకంగా ఏర్పడిన సరిహద్దులను గౌరవించాలని, ద్వైపాక్షిక సమస్యలను పరిష్కరించుకొనడానికి బలప్రయోగానికి గాని బెదిరింపులకుగాని దిగరాదన్న సోవియెట్ వైఖరిని శ్రీ దినేష్‌సింగ్ బలపరచారు.

సరిహద్దు వివాదాలను శాంతియుత సంప్రతింపులద్వారా పరిష్కరించుకొనాలని చైనాను రష్యాచేసిన సూచనపట్ల అయన హర్షం వెలిబుచ్చారు.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు సమస్య

ఉన్నతాధికార కమిషన్‌ను ఏర్పాటుచేయాలని శ్రీ హెడా సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8— ప్రత్యేక తెలంగాణా ఆందోళనను గురించి పరిశీలించడానికి ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి మాజీ పార్లమెంట్ సభ్యుడు, ప్రముఖ తెలంగాణా నాయకుడు అయిన శ్రీ హెచ్. సి. హెడా విజ్ఞప్తిచేశారు.

ప్రధాని ఇందిరా గాంధికి అయిన ఒక లేఖవ్రాస్తూ ఆంధ్రలో వుండాలని కోరుకున్నదీ లేదీ తెలుసుకొనడానికి అయిదేళ్ళ తర్వాత తెలంగాణా ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోనాలని రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం సూచించినదని అయన అన్నారు.

హైదరాబాద్‌లోని కొన్ని కాలనీలలో నాయకుల పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 8— తెలుగునాడు శాంతి సమితి అధ్యక్షులు శ్రీ పసల సూర్యచంద్రరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కృష్ణరాజు, కార్యదర్శులు శ్రీయుతులు పి. గోవిందుచారి, డి. కె. రావు ఇతర జనతా ఫ్రంట్ నాయకులు గత రాత్రి రెండు కాలనీలలో పర్యటించి, ఆ ప్రాంతంలోని ప్రజలతో చర్చలు జరిపారు.

రెండు ప్రాంతాల ప్రజలు తరచుగా సమావేశాలై ప్రాచీన కాలం నుంచి తెలుగువారి సొత్తు అయిన సాంస్కృతిక, మానసిక సమైక్యతకు కృషి చేయాలని నాయకులు కోరారు. విరోధ ప్రాంతాల ప్రజల మధ్య సమావేశాలు జరగడం నిన్న మొదలయింది.

రష్యా రాకెట్స్ వెనుకంజ

అమెరికా రక్షణ మంత్

"బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలి"

కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గం విజ్ఞప్తి

రాష్ట్రంలో మూకుమ్మడి అరెస్టులపట్ల నిరసన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఏప్రిల్ 7—

తెలంగాణా సమస్యకు నిజంగా పరిష్కారం కనుగొనాలని కేంద్రం భావించిన పక్షంలో రాష్ట్రంలోని ఉభయ ప్రాంతాల ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి, పరిపాలనను తాత్కాలికంగా గవర్నర్‌కు అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గం కోరింది

స్వతంత్ర పార్టీ కార్యవర్గ సమావేశం నేడిక్కడ శ్రీ గొట్ట లక్ష్మన్న అధ్యక్షతన జరిగింది.

తెలంగాణా సమస్య పరిష్కారానికి ముందుగా తెలంగాణా ప్రజలలో మానసికంగా మార్పు తీసుకొనివారాలాలి. అట్టి మార్పు తీసుకొనిరావాలంటే కేంద్ర ప్రభుత్వం ఈ క్రింది చర్యలను చైతన్యవంతమైన స్వతంత్రపార్టీ కార్యవర్గం సూచించింది.

1. "ఆంధ్రప్రదేశ్‌లోని ఉభయ ప్రాంతాల ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి, పరిపాలన బాధ్యతలను స్వీకరించవలసిందిగా గవర్నర్‌ను కోరాలి.

2. అరెస్టు చేసిన వారిని, నిర్బంధంలోకి తీసుకొన్న వారిని వెంటనే విడుదల చేయాలి.

3. తెలంగాణా కాసన సభ్యులు, తెలంగాణా ఉద్యమం నాయకుల సమావేశాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటుచేసి, ఆ తర్వాత రాష్ట్ర శాసన సభల సంయుక్త సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయాలి.

ఆంధ్రప్రదేశ్ సమైక్యాన్ని పరిరక్షించడానికి. రెండు ప్రాంతాల మధ్య సామరస్య పూర్వక సంబంధాలను నెలకొల్పడానికి స్వతంత్రపార్టీ చేసిన ప్రయత్నాలను శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఆయన మంత్రివర్గం ఏ మాత్రం గౌరవించక పోవడంవల్ల కార్యవర్గం తన విచారాన్ని వ్యక్తం చేసింది.

పోలీసు కాల్పులపై నిరసన ప్రకటన

కాకినాడ తదితర పట్టణాలలో జరిగిన పోలీసుల కాల్పుల వంటి దమన విధానాలకు దిగిన ప్రభుత్వ చర్యలను కమిటీ ఖండించింది.

క్షతగాత్రుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

న్యాయ విచారణ

సికింద్రాబాద్ పోలీసు కాల్పులపై పేజీ స్ట్రీట్ ద్వారా న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ స్వతంత్ర పార్టీ కమిటీ తీర్మానించింది.

అరెస్టుల ఖండన

రాష్ట్రవ్యాప్తంగా గత రెండు రోజులలోను శ్రీ పుచ్చా పోతురాజువంటి పెక్కుమంది నాయకులను అరెస్టుచేసిన ప్రభుత్వం చర్యలను కమిటీ తీవ్రంగా విరసించింది. ఇట్టి చర్యలు తెలంగాణాలో ప్రస్తుతంవున్న తీవ్ర పరిస్థితులను మరింత దుర్భరం చేయగలవని కమిటీ అభిప్రాయపడింది.

ఉన్నతస్థాయి సమావేశం

ఉన్నతస్థాయి సమావేశానికి తెలంగాణా రక్షణలను అమలు పరచడంలో విఫలమైన ప్రధాని కాంగ్రెసువారినే అహ్వానించడం ద్వారా సమస్యను పరిష్కరించడానికి బదులు దాని నుంచి తప్పుకొనడానికి ప్రయత్నిస్తున్నట్టు కమిటీ అభిప్రాయపడింది. ఇటి చర్య తెలంగాణా ప్రజలను అవమానపరచినట్టు కాగలదని కమిటీ పేర్కొన్నది.

తెలంగాణా ఉద్యమం పరిస్థితి

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం ప్రత్యేక రాష్ట్రం ఇవ్వక తప్పని స్థితి కల్పించగల స్థాయికి చేరినట్టు తమ పార్టీ దృఢంగా నమ్ముతున్నదని కమిటీ పేర్కొన్నది.

గాంధి, నెహ్రూలపై జాదవ్‌పూర్ విద్యార్థుల అగౌరవకర వ్యాఖ్యలు

లోకసభలో విద్యామంత్రి డాక్టర్ రావు విచారం వ్యక్తం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7— జాదవపూర్ విశ్వవిద్యాలయ విద్యార్థుల సంఘం పాంథ్ పక్ ఉపసంఘం ఏర్పాటుచేసిన అభివృద్ధికర సాంస్కృతికవారోత్సవం సందర్భంగా ప్రదర్శించిన సంచికలో మహాత్మాగాంధీ, జవహర్‌లాల్‌లపై అగౌరవకరమైన వ్యాఖ్యలు ఉన్నందుకు తనకు ఆశ్చర్యం కలిగిందని కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ వి.కె.ఆర్.వి. రావు నేడు లోకసభలో తెలియజేశారు.

శ్రీ ఇలాపాల్ దాదరి (కాం) తెచ్చిన పావపాన తీర్మానానికి సమాధానంగా ఒక ప్రకటన చేస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. ఆ వ్యాఖ్యలను ఉపాధ్యాయ మండలి, సైన్సు విద్యార్థి సంఘం, అనేక మంది విద్యార్థులు వ్యక్తిగతంగా ఖండించారని కూడా మంత్రి తెలియజేశారు.

కడపజిల్లా సమితి ప్రాంతాలలో 113 బావుల త్రవ్వకం

రు. 82,745లు మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, ఏప్రిల్ 8— కమలాపురం, ప్రొద్దుటూరు, కడప, రాజంపేట, కోడూరు, జమ్మలమడుగు, ముద్దనూరు, పులివెందుల, రాయచోటి, లక్కిరెడ్డిపల్లి సమితి ప్రాంతాలలో నీటి కొరతను నివారించి, మహాత్మా కార్యక్రమం క్రింద అత్యవసరంగా నీరు లభించేటట్లు చూసే నిమిత్తం 113 బావులను త్రవ్వడానికి 82 వేల 745 రూపాయల మేరకు తాండవాలను అంగీకరించారని, మరొక లక్ష 67 వేల 225 రూపాయల మేరకు అందనా మొత్తాలను అనుమతించినట్లారని జిల్లా కలెక్టరు కె.వి. ఎం. రావు మొన్న పాయంత్రం తెలియజేశారు.

ఎండిపోయిన బావులను లోతు త్రవ్వించడం నీటి పూలను వెలికితీసే నిమిత్తం రిగ్గులను వినియోగించ వలసిందిగా ఇంజనీరింగ్ శాఖకు మానించామని, గ్రామీణ ప్రాంతాలలో ఎట్టి నీటి కొరత వాటిల్లకుండా పుండే నిమిత్తం అతి జాగరూకతతో పరిస్థితిని గమనించవలసిందిగా జిల్లాలోని రెవిన్యూ డివిజనల్ అధికారులను, తహశీల్దారులను, బి.డి.ఓ.లను ఆదేశించామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

నాలుగున్నర లక్షలతో మత్స్య పరిశ్రమాభివృద్ధి

కర్నూలు జిల్లా పరిషత్తు తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కర్నూలు, ఏప్రిల్ 8—

రాష్ట్ర అభివృద్ధి మండలి పథకం కింద కర్నూలు జిల్లాలో నాలుగు లక్షల 50 వేల రూపాయల ఖర్చుతో మత్స్య పరిశ్రమను కృషిచేయాలని మొన్న జిల్లా పరిషత్తులో తీర్మానించారు.

జిల్లా పరిషత్తు సుమారు 1 12,000 రూపాయల ఖర్చును భరిస్తుంది. మిగిలిన ఖర్చును ప్రభుత్వం భరిస్తుంది లేదా స్టేట్ బ్యాంకు అప్పు ఇచ్చుంది.

కర్నూలు జిల్లాలో రాష్ట్ర జాతీయ విత్తనాల మండలి నిండించే విత్తనాలను రైతులకు, ప్రభుత్వానికి మధ్య దళారీలకు లాభం లేకుండా దర నిర్ణయించవలసిందని ప్రభుత్వానికి తెలపడానికి జిల్లా పరిషత్తు సాధారణ సమావేశంలో ఉపసంఘాన్ని నియమిస్తానికి పరిచత్తు అధ్యక్షులకి అధికారం ఇచ్చారు.

కర్నూలు జిల్లాపరిషత్తు సాధారణ సమావేశం జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ ఎం. లక్ష్మీకాంతారెడ్డి అధ్యక్షతన మొన్న శ్రీశైలంలో జరిగినది.

కాసన సభ్యులు శ్రీ టి. వి. సుబ్బారెడ్డి కూడా హాజరయారు

పరిషత్తు మాజీ అధ్యక్షులు శ్రీ పట్టాడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ, జాతీయ విత్తనాల మండలివారు విత్తనాలన్నారా మధ్యదళారీ మాత్రం బాగుపడుతున్నారని విమర్శించారు.

ప్రాంతీయ రీజ్యూటీ వ్యవసాయ అధికారి శ్రీ సి. మహానందిరెడ్డి మాట్లాడుతూ, కర్నూలు జిల్లాలో ఇసుకూడు, సిద్ధాపురం గ్రామాలలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం కింద విత్తనాలను నండిస్తున్నామని, అయితే, కేంద్ర ప్రభుత్వంవారు నీటిఅట్ల ద్వారా నందించి అమ్ముతున్నారని, రైతులకు గిట్టుబాటు ధరలోనే విత్తనాలను అందజేయడానికి ప్రయత్నిస్తామని తెలిపారు.

జిల్లాలో 'రిగ్గులను' గురించి కలెక్టరు శ్రీ జయకర్ పి. జాన్సన్ మాట్లాడుతూ, జిల్లాలో మూడు రిగ్గులు కలవని, 'అగ్రో ఇండస్ట్రీస్' వారిది ఒకటి మాత్రమే కలదని, ప్రయోజనంగా అదోని, డోన్‌లో లభిస్తాయని చెప్పారు.

కాసన సభ్యులు శ్రీ పూలసుబ్బయ్య కాసనసభలో 'అగ్రో-ఇండస్ట్రీస్' వారు కర్నూలు జిల్లాకు అయిదు రిగ్గులను సరఫరా చేసినట్లు మీకు తెలిసిన్నట్టు చెప్పగా, జిల్లా కలెక్టరు "ఇంతవరకు మాకు ఒక రిగ్గు మాత్రమే వచ్చినది" అని అన్నారు.

జిల్లాలో ని ఆహార నిల్వలను గురించి జిల్లా సప్లయి ఆఫీసరు శ్రీ రాజు తెలియచేస్తూ, బియ్యం అయిదు వందల టన్నులు మాత్రమే కలవని, ఇంకా మూడు వందల టన్నులు అవసరం కావలసిన అన్నారు.

జిల్లాలో కిరసనాయిలు దొరకనిమాట కూడా వాస్తవమే కాని, మనకు రావలసిన 1045 కిలోలీటర్లు రావడంలేదని, ప్రస్తుతం 350 నుంచి 400 కిలోలీటర్లు మాత్రమే వస్తున్నదని. దీనిని జిల్లా అంతటికి సరఫరా చేయవలసిన అయిన అన్నారు.

వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు

సామర్లకోట రైతుల దినోత్సవంలో షెరీఫ్ విజ్ఞప్తి

కాకినాడ, ఏప్రిల్ 8—సామర్లకోట సమితి అధ్యక్షులు శ్రీ వి. సోమరాజు అధ్యక్షతన ఇటీవల రైతుల దినం జరుపుకొన్నారు.

వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ జి. రామారావు ప్రారంభోత్సవం చేస్తూ అధికారులంతా విచ్చేసినందుకు ఉపయోగించవలసి రైతులను సంతోషం వెలిబుచ్చారు.

తొలుత రాష్ట్ర విత్తనాల క్షేత్రం మానేజరు శ్రీ ఎం. ఎస్. నారాయణ రెడి స్వాగతం చెప్పారు.

శ్రీ వై. నారాయణ మూర్తి, శ్రీ భావ నారాయణ మాట్లాడారు.

వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబించమని జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ జి. ఎం. షెరీఫ్ రైతులను విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ్యవదర్శన శాలను శ్రీ బోయ రాజు ప్రారంభించారు.

సారా కాచిన వ్యక్తికి రెండేళ్ళు కఠిన శిక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె, ఏప్రిల్ 8—ఇటీవల రాజోలులో అట్టిపెట్టి సారాకాస్తున్నాడనే నేరానికి ఒక వివి రేపల్లె మధ్యాహ్న విశేష కాల ఇన్ సెక్టరు శ్రీ ఎస్. ఎ ఖాదర్ అరెస్టుచేసి రేపల్లె అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టులో తేనుపెట్టగా, శ్రీ ఎం. రామచంద్రారెడ్డి ముద్దాయికి రెండు సంవత్సరాలు కఠినశిక్ష, రు 50 జరిమానా విధించారు.

అమలాపురానికి కొత్త టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి

అమలాపురం, ఏప్రిల్ 8— ఇటీవల ఇక్కడ రాజమండ్రి ఎస్. డి. ఓ. టి శ్రీ మహమ్మద్ యూనిస్ "టి. 43" సిస్టమ్‌తో వున్న టెలిఫోన్ ఎక్స్‌ఛేంజికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సిస్టమ్ పోర్టులమీద అరు ట్రంకాల్ ఆపరేటర్లు ఒకేసారి పనిచేయడానికి వీలు వుంటుందని, ట్రంక్‌కాల్సు త్వరగా ఇవ్వడానికి వీలుంటుందని శ్రీ యూనిస్ తెలియజేశారు.

అమలాపురం ఇ.ఎస్.పి శ్రీ కె. సూర్యనారాయణ, కొత్తఎక్స్ఛేంజి పనిచేసేతీరును వివరించారు.

మండపేటలో సినీహాస్య నటునికి రచయితకు సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఏప్రిల్ 8— సుప్రసిద్ధ చలనచిత్ర హాస్యనటులు శ్రీ అల్లు రామలింగయ్యను, సినీ నాటక రచయిత శ్రీ భమిడిపాటి రాధాకృష్ణను ఇటీవల ఇక్కడికి 20 మైళ్ళ దూరంలోనున్న మండపేటలో విజయమహాల్ వారు మండపేట మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ వేగుళ్ళ వీర్రాజు అధ్యక్షతన జరిగిన సభలో సన్మానించారు. సాదర సన్మానపత్రాలతో వస్త్రాలతో చందన తాంబూలాదులతో సన్మానించారు.

శ్రీ రామలింగయ్యకు 'హాస్య నటనా ప్రపూర్ణ' బిరుదాన్ని కూడా ఇచ్చి గౌరవించారు.

శ్రీ పెనుమర్తి నారాయణమూర్తి, శ్రీ జి. చక్రవర్తులు శ్రీరామలింగయ్యను, శ్రీ రాధాకృష్ణను తమ "విజయమహాల్, రజత చిహ్నాలనిచ్చి సత్కరించారు.

శ్రీ సుహాసిని శ్రీ రామలింగయ్యకు శ్రీ ఎం. వి. ఎస్. దాసూరావు శ్రీ రాధాకృష్ణకు వారి నటనా, రచనా చాతుర్యాన్ని ఉద్ఘాటిస్తూ సన్మాన పత్రాలను చదివి సమర్పించారు.

శ్రీయుతులు కొండవలి భాస్కరరావు, సహదేవ సూర్యప్రకాశరావు, డాక్టరు వి. సుబ్బారావు ప్రసంగించారు.

పూర్వా పిక్చర్స్ (ప్రతినిధి శ్రీ జి. రామచంద్ర "తథానాయకుడు" ప్రదర్శన సందర్భంగా మండపేటలో దాని అధినాయుడు జిల్లాలో ని ఇతర పెంటర్లను తలదన్నినదన్నారు.

శ్రీ దాలంత్రిపు శ్రీరామమూర్తి వందన సమర్పణం కావించారు.

వివాహ మహోత్సవం

పిఠాపురం, ఏప్రిల్ 8—స్థానిక విద్యేశ్వరా పిక్చర్స్. శ్రీ వెంకటేశ్వరా టాకీసు ప్రోప్రైటరు, ప్రముఖ నేత వ్యాపారి శ్రీ నడిపల్లి వెంకటేశ్వర్లు మనూరి సౌదాగ్యవతి పద్మేశ్వర వెంకట సత్య వర్తరాజ కుమారికి శ్రీ దుర్గా బుర్రిరాజు కుమారుడు చిరంజీవి వెంకటసుబ్రహ్మణ్యానికి గతనెల 29వ తేదీన ఇక్కడ వివాహమహోత్సవం వైదికోపేతంగా జరిగినది. పెళ్ళికుమార్తె పుత్రప్రముఖులు. వ్యాపారులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

కోవూరులో కుటుంబ నియంత్రణ శిబిరం

వి. ఎల్. డబ్ల్యు ఎక్స్‌టెన్షన్ అధికారుల శిక్షణ

కోవూరు, ఏప్రిల్ 8— నెల్లూరు జిల్లా కోవూరులో ఇటీవల మూడు రోజులపాటు కుటుంబనియంత్రణ శిబిరాన్ని నిర్వహించారు.

గ్రామ ప్రజలకు అర్థమయ్యే విధంగా కుటుంబ నియంత్రణ ప్రచారం జరగాలని శిబిరానికి ప్రారంభోత్సవంచేస్తూ కాసన సభ్యులు శ్రీ వి. పాపిరెడ్డి అన్నారు.

అధ్యక్షత వహించిన నెల్లూరు టి. బి. అస్పత్రి సూపరింటెండెంట్ డాక్టరు వి. గోవిందస్వామి మాట్లాడుతూ మొదటి పంచవర్షప్రణాళికలో, రెండవపంచవర్షప్రణాళికకి వ్యవధి ఇవ్వాలని, మూడవదానికి నివారించాలని సూచించారు. జీవిత, కుటుంబాలు పున్నవారు పిల్లలు కనకుండా నిరోధం అవలంబించేటట్లు చేయవలసిన అని చెప్పారు.

జిల్లా వైద్యశాఖాధికారి డాక్టరు జి. నరసింహం డాక్టరు పి. మధుసూదననాథ్, డాక్ టెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ ఎం. శంకరయ్య, ఎలాయిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసరు డాక్టరు ఎం. గంగిరెడ్డి ఉపన్యసించారు.

వి. ఎల్. డబ్ల్యులు, నిర్వహణ అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామాధ్యక్షులు తదితర స్థానిక ప్రజలకు శిబిరంలో కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి శిక్షణ గరిపారు.

కోవూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కె. శ్రీనివాసులరెడ్డి శిక్షణ పొందిన వారికి యోగ్యతాపత్రాలను ఇచ్చారు.

దాకు ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేటర్ శ్రీ జి. అయోధ్యరామయ్య వందన సమర్పణ చేశారు.

ఖమ్మం జిల్లా అభివృద్ధి మండలి సమావేశం

భద్రాచలం, ఏప్రిల్ 8— ఖమ్మం జిల్లా పరిషత్తు అభివృద్ధి మండలి ఇటీవల బూర్గంపాడులో సమావేశమయింది.

శ్రీ టి. వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు.

జిల్లా కలెక్టరు శ్రీ ప్రేంరాజ్ మదన్, జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ జలగం కొండలరావు, తదితరులు సమావేశానికి హాజరయారు.

వ్యవసాయం, నీటి పారుదల కార్యకలాపాలను సంఘం సమీక్షించింది.

త్వరలో 28 లక్షం రూపాయల వ్యయముతో పథకాలు చేపట్టనున్నట్టు సహకార సంఘాల స్పెషల్ రివ్యూటీ రిజిస్ట్రార్ శ్రీ కె. ఎస్. స్వామి చెప్పారు.

అదికోత్పత్తి నిచ్చే వంగిడాలను విరివిగా వాడవలసిందని కలెక్టరు విజ్ఞప్తి చేశారు.

బొగ్గుగని పై కప్పుకూలి ఒకరి దుర్మరణం

కొత్తగూడెం, ఏప్రిల్ 8— సింగరేణి బొగ్గు గనుల కంపెనీకి చెందిన ఆనంద ఖనిలో బొగ్గునింపే కార్మికుడు శ్రీ వేరెల్ల రాములు, మొన్న సాయంత్రం నాలుగు గంటల సమయంలో గని పై కప్పుకూలి మరణించాడు.

సింగరేణి బొగ్గు గనులలో ప్రమాదాల సంఖ్య తగ్గుదల

రక్షణ వారోత్సవంలో శ్రీ ఆహూజా వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, ఏప్రిల్ 8— సింగరేణి బొగ్గుగనుల కంపెనీ ఆరవ వార్షిక గనుల రక్షణ వారోత్సవంలో, సింగరేణి గనుల జనరల్ మేనేజర్ శ్రీ వి. ఎస్. కల్యాణి అధ్యక్షోపన్యాసం చేస్తూ, పర్యవేక్షకులు, ఉద్యోగులు, అధికారుల మధ్య రక్షణ విషయంలో అవిచ్ఛిన్నత ఏర్పడినట్లయితే అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటున్నారని, తత్ఫలితంగా ఈ సంవత్సరంలో చక్కని ప్రగతి సాగిస్తున్నారని వివరించారు.

ఇటి వారోత్సవాలవల్ల కార్మికులలో చైతన్యం ఏర్పడి ప్రమాదాలు తగ్గాయని చెబుతూ రక్షణ విషయంలో అనికితో కృషి చేసిన వారందరి ఆయన అభినందించారు.

కొత్తగూడెం రక్షణపథకాన్ని అవిష్కరించారు కొత్తగూడెం డివిజన్ ఏజెంటు శ్రీ పరాంజపే స్వాగతంపలికారు.

పరంగిరీ, గనుల రక్షణ డిప్టీ డైరెక్టరు శ్రీ అహూజా ప్రసంగిస్తూ సింగరేణి గనులలో ప్రమాదమంగా పోటీలను ప్రవేశపెట్టారని, ఇవి చేరంలోని గనుల క్షేత్రాలలో నిర్వహించినవాటిలో మొట్టమొదటివని తెలియజేశారు. వీనివల్ల పర్యవేక్షకులలో బాధ్యతను, గౌరవాన్ని, పనిలో శ్రద్ధను పెంపొందింపజేశాయని, అతి తీవ్రమైన ప్రమాదాల సంఖ్య వలభై శాతంపైగా తగ్గిపోయినదని ఆయన విశదీకరించారు.

సింగరేణి బొగ్గుగనులలో తీవ్రమైన ప్రమాదాల సంఖ్య 1962 సంవత్సరంలో 406 వుండగా, 1963లో 238కు తగ్గిపోయిందని, అతిప్రమాద భూయిష్ఠమైన దుస్సంఘటన సంఖ్య 1962లో 18 వుండగా 1963లో 8 కి తగ్గినదని ఆయన తెలిపారు.

గత సంవత్సరమే ప్రారంభించిన, పర్యవేక్షక వృత్తి శిక్షణ కార్యక్రమంవల్ల వారి విధులను సమగ్రంగా గుర్తించి, భద్రతాయుత పరిస్థితితో పని చేయడానికి దోహదం చేసిందని ఆయన చెప్పారు.

గనుల రక్షణ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎస్. కుమార్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

శ్రీమతి వి ఎస్. కల్యాణి బహుమతులను పంచిపెట్టారు.

అయిదవ ఇంజినీర్ సేవింగ్ శ్రీ కె. ఎస్. అయ్యంగారి వందనసమర్పణతో సభ ముగిసింది.

గ్రామాధికారుల సభ తీర్మానం

అమలాపురం, ముమ్మిడివరం ఉద్యోగుల సమర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, ఏప్రిల్ 8—విజయవాడలో ఇటీవల రాష్ట్ర గ్రామాధికారుల సమావేశం తీర్మానించిన ఎనిమిది కోర్కెలను మొన్న ఇక్కడ అమలాపురం తాలూకా, ముమ్మిడివరం సబ్ తాలూకా గ్రామాధికారులు సమావేశమై వాటిని సమర్థించారు.

ఈ సమావేశం ఎస్. కె. సి.సి. బ్యాంకి ఆవరణలో జరిగింది. దీనికి శ్రీ కోరుమిల్లి వీరభద్రరావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు వి. వెంకటరత్నం, ఎం. సూర్యారావు, ఎం. వి. కృష్ణారావు, డి. రామకృష్ణారావు, కె. కొండిరాజు తదితరులు ప్రసంగించారు.

రాష్ట్ర సంఘం ఆదేశాల ప్రకారం సమ్మె కొనసాగించాలని కూడా నిర్ణయించారు.

శ్రీ ఎం. కృష్ణారావు వందన సమర్పణ చేశారు.

సమ్మెలో అమలాపురం తాలూకాకు చెందిన 417 మంది, ముమ్మిడివరానికి చెందిన 286 మంది సమ్మెలో పాల్గొంటున్నారు.

భీమవరంలో శ్రీరామ యాగం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, ఏప్రిల్ 8—స్థానిక శ్రీరామ పురంలో జరుగుతున్న శ్రీరామయాగం పరిపూర్ణత సమీపించి స్వామి పరమానంద సరస్వతి మహాపాత్రలో పరిపూర్ణ జగద్గురు శంకరాచార్య వారుగల కేవిన మాట్లాడుతూ, ప్రస్తుత విద్యావిధానంలో వచ్చిన మార్పును గురించి ప్రస్తావిస్తూ, పిమ్మటనంతరం పెద్ద పెద్దఉద్యోగాలు పొందినవారు తమ కనీసాలను బాగాలుగా అనుభవించడంలో పారమార్థిక చింతలేకపోవడం చాలా విచారకరమని చెప్పారు.

కొందరు తమ భోగ విలాసంలో తల్లిదండ్రులను పోషించడానికి నిరాకరిస్తూ, తమ పిల్లలు పున్న దుర్కలను ఎంచలేని స్థితి తెచ్చుకున్నారని, అటివారిదగ్గ పున్న దుర్కలు నిరర్థకమైన ఉదువు కాని, వ్యయం కాని లేకపోవడం వారికంటే ఎక్కువ అదృష్టవంతులు అయినవారు అయిన విమర్శించారు.

ప్రస్తుత ప్రపంచరుగుణం అనేది వాస్తవమైన సుఖం కాదని, అది సత్యాన్ని వాడి పరంలో వ్యయపరిచే రోజుల్లోను, కాలాన్ని సద్వినియోగపరచడం అవసరమని స్వామి విజ్ఞప్తి చేశారు.

మానవుడు తనయందుగల విచక్షణాసత్తులను తగ్గించుకోవడం చాలా అవసరమని, కోర్కెలు లేనివాడు తరలో దేనికం మనుగడిపిని గుర్తించడానికి సాధకుడు కావలసిన అవసరం ఉందని స్వామి చెప్పారు.

"గ్రామాధికారుల కోర్కెలు మన్నించాలి"

శ్రీకాకుళం జిల్లా స్వతంత్ర పార్టీ నాయకుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, ఏప్రిల్ 8—జిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం మొన్న జరిగినది. జిల్లాలో అభివృద్ధికి సంబంధించిన అనేక విషయాలను చర్చించారు.

ప్రసిద్ధ కార్యకర్తలయిన శ్రీయుతులు పి. సూర్యనారాయణ, కె. శంకరనారాయణ, పి. కృష్ణమూర్తి వ్యతికి సమావేశం సంతాపం ప్రకటించినది.

జిల్లాలో కరవు, తుఫాను వల్ల ప్రజలు బాధపడుతున్న సమయంలో సత్వరవిచారణ చర్యలకు పూనుకొనిన జిల్లా కలెక్టరు శ్రీ వి. ఆర్. కె. కృష్ణకి సమావేశం అభినందించినది.

తుఫానుబాధితులకు ఇతోధికంగా వెంటనే సహాయం చేయవలసిందని ప్రభుత్వాన్ని విన్నవించారు.

ఇక్కడి, పార్వతీపురం ప్రాంతాలలో జూనియరు కాలేజీలు కావ, మొదటి తరగతి కళాశాలలను నెలకొల్పవలసిందని వీరు సూచించారు.

సోంపేట, మందసా, పంగిడి ప్రాంతాలలో చెరకు ఉత్పత్తి బాగా వున్నదికనుక, రెండు కోపరేటివ్ చక్కెర ఫ్యాక్టరీలను నెలకొల్పి, రైతులను ప్రోత్సాహం ఇవ్వవలసినదిగా ప్రభుత్వాన్ని సమావేశం కోరినది.

జిల్లాస్థాయిలో గాంధి శతజయంత్యుత్సవాలను జరిపించడానికి శ్రీ యుతులు బొడ్డేపల్లి రాజగోపాలరావు, చీకటి పరశురామనాయుడు మొదలయిన సదస్యులతో జిల్లా కాంగ్రెసు ప్రముఖులతో ఒక ఉప సంఘాన్ని ఏర్పాటుచేశారు.

సమావేశానికి జిల్లాకాంగ్రెసు చైర్మన్ పిసిడి నెట్టు శ్రీ చీకటి పరశురామనాయుడు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఇప్పిలి జోగారావు వందనసమర్పణం కావించారు.

శ్రీకాకుళం జిల్లాలో చక్కెర ఫ్యాక్టరీలు

స్థాపనకై కాంగ్రెసు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, ఏప్రిల్ 8—జిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం మొన్న జరిగినది. జిల్లాలో అభివృద్ధికి సంబంధించిన అనేక విషయాలను చర్చించారు.

ప్రసిద్ధ కార్యకర్తలయిన శ్రీయుతులు పి. సూర్యనారాయణ, కె. శంకరనారాయణ, పి. కృష్ణమూర్తి వ్యతికి సమావేశం సంతాపం ప్రకటించినది.

జిల్లాలో కరవు, తుఫాను వల్ల ప్రజలు బాధపడుతున్న సమయంలో సత్వరవిచారణ చర్యలకు పూనుకొనిన జిల్లా కలెక్టరు శ్రీ వి. ఆర్. కె. కృష్ణకి సమావేశం అభినందించినది.

తుఫానుబాధితులకు ఇతోధికంగా వెంటనే సహాయం చేయవలసిందని ప్రభుత్వాన్ని విన్నవించారు.

ఇక్కడి, పార్వతీపురం ప్రాంతాలలో జూనియరు కాలేజీలు కావ, మొదటి తరగతి కళాశాలలను నెలకొల్పవలసిందని వీరు సూచించారు.

సోంపేట, మందసా, పంగిడి ప్రాంతాలలో చెరకు ఉత్పత్తి బాగా వున్నదికనుక, రెండు కోపరేటివ్ చక్కెర ఫ్యాక్టరీలను నెలకొల్పి, రైతులను ప్రోత్సాహం ఇవ్వవలసినదిగా ప్రభుత్వాన్ని సమావేశం కోరినది.

జిల్లాస్థాయిలో గాంధి శతజయంత్యుత్సవాలను జరిపించడానికి శ్రీ యుతులు బొడ్డేపల్లి రాజగోపాలరావు, చీకటి పరశురామనాయుడు మొదలయిన సదస్యులతో జిల్లా కాంగ్రెసు ప్రముఖులతో ఒక ఉప సంఘాన్ని ఏర్పాటుచేశారు.

సమావేశానికి జిల్లాకాంగ్రెసు చైర్మన్ పిసిడి నెట్టు శ్రీ చీకటి పరశురామనాయుడు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఇప్పిలి జోగారావు వందనసమర్పణం కావించారు.

కె. సి. కాల్వకు నీరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఏప్రిల్ 8— కర్నూలు, కడప కాల్వకు నీటిని ఏప్రిల్ 30 వ తేదీ వరకు సరఫరా చేయగలరని ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు శ్రీ వెంకటరెడ్డి తెలియజేశారు.

నీటి కొరత

కర్నూలు, ఏప్రిల్ 8— అళ్ళగడ్డ తాలూకాలోని కర్నూలు-కడప కాల్వ కాపు సమితి ఛైర్మన్ శ్రీ పి. వెంకటరెడ్డి తెలియజేశారు.

కర్నూలు-కడప కాల్వ నీటిని ఏప్రిల్ 30 వ తేదీ వరకు సరఫరా చేయగలరని ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు శ్రీ వెంకటరెడ్డి తెలియజేశారు.

చీరాల వీధులలో కూరగాయలఅమ్మకం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, ఏప్రిల్ 8 — గుంటూరు జిల్లా చీరాలలో కూరగాయల వర్తకులు వీధులలో దుకాణాలను తెరచి అమ్ముతున్నారు.

కూరగాయల మార్కెట్టులో నిర్ణయించిన పన్నులు మిండి వసూలను వసూలు చేస్తున్నారని, అందుకు నిరసనగా కాపు ఈ చర్యకై కొంటున్నామని వర్తకసంఘం వారు అంటున్నారు. అయితే, వీధులలో అలా అమ్మడానికి వీలులేదని అధికారులు అభ్యంతరాలు చెబుతున్నారు.

ఇవి కూరగాయల వర్తకులకు జీవన్మరణ సమస్యగా పరిణమించినదని భావిస్తున్నారు.

పెరిచేరులో పశు కేంద్రం

అంబాజీపేట, ఏప్రిల్ 8— తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట పంచాయతీ సమితికి చెందిన పెరిచేరులో నూతనంగా నిర్మాణంచేసిన పశుసంవర్ధక ఉప కేంద్రానికి సమితి అధ్యక్షులు శ్రీ చింతం వెంకట్రాయుడు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఈ కేంద్రంతో కలిసి ఈ సమితిలో ఆయిదు కేంద్రాలు వున్నాయి.

వంగాయతి పర్యంగ్ శ్రీ పెద్దింటి వర నింహాచార్యులు స్వాగతంపలికారు. మి. డి. ఓ. శ్రీ తలవర్తి సుబ్బారావు

క్రీడాభిరామం

వెంకట్రావు మెమోరియల్ ఫుట్‌బాల్

సెమీఫైనల్స్‌కు రోడ్ ట్రాన్స్‌పోర్టు జట్టు చేరిక

5-1 స్కోరుతో డిఫెన్సర్స్‌పై విజయం

హైదరాబాద్, ఏప్రిల్ 8—

అక్కడ రైల్వే గ్రౌండ్సులో నిన్న జరిగిన ఎనిమిదవ వార్షిక బి.ఎస్. వెంకట్రావు మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్స్‌లో రోడ్ ట్రాన్స్‌పోర్ట్ రిక్రియేషన్ క్లబ్బు జట్టు 5-1 తో ఇండియన్ డిఫెన్సర్స్ జట్టును ఓడించి సెమీఫైనల్స్‌కు చేరుకున్నది.

రోడ్ ట్రాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్ జట్టుకు చెందిన శ్రీనివాస్ వరుసగా నాలుగు గోల్సును సాధించాడు.

మన్న జరిగిన ఆటలో దాదాపు ఒకవైపు ఆధిపత్యం వహించింది. ఇండియన్ డిఫెన్సర్స్ జట్టు ఒక గోలును మాత్రమే సాధించింది.

హైదరాబాద్, పంజాబ్ పోలీసుల ఆట డ్రా

త్రివేంద్రం, ఏప్రిల్ 8— నిన్న ఇక్కడ జరిగిన తొలి పోలీ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ స్టేట్ బ్యాంకి, బండర్ పంజాబ్ పోలీసు జట్టు ఆట డ్రాగా ముగిసింది.

రెండు జట్టులలో ఎవరూ ఒక గోలును కూడా స్కోరుచేయలేదు

పంజాబ్ పోలీసులకు స్కోరింగ్ అవకాశాలు ఎక్కువగా లభించాయి. అయితే స్టేట్ బ్యాంకి ఆటగాళ్ళు క్రమశిక్షణతో వ్యవహరించడం వల్ల, పంజాబ్ జట్టు ఆటను సాగలేదు

డేవిస్‌కప్ టెన్నిస్

సెక్షన్ "ఏ" మ్యాచ్‌లో దక్షిణ వియత్నాం విజయం

సియోల్, ఏప్రిల్ 8—సియోల్ స్టేడియం టెన్నిస్ కోర్టులో నిన్న జరిగిన డేవిస్‌కప్ పోటీల మండలం సెక్షన్ "ఏ" మ్యాచ్‌లో దక్షిణ వియత్నాం గెలుపొందినది.

దక్షిణవియత్నాం 3.2స్కోరుతో దక్షిణ కొరియాను ఓడించడం జరిగింది.

వియత్నాంకు చెందిన ప్రముఖ ఆటగాడు. టాన్ బాన్ 6-4, 6-3, 3-6, 4-6, 7-5 స్కోరుతో కొరియాకు చెందిన టూహ్యాన్ క్విమను ఓడించాడు.

శనివారంనాడు జరిగిన ఓపెనింగ్ సింగిల్స్ మ్యాచ్‌లో దక్షిణ వియత్నాం ఓడిపోయింది. అయితే డబుల్స్‌లో 6-0, 6-0, 6-0 లో నిన్న గెలుపొందినది.

నిజామాబాద్ జిల్లాలో అభివృద్ధి పనులు

డెవలప్‌మెంట్ బోర్డు సమావేశంలో సమీక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 8—నిజామాబాద్ జిల్లా కలెక్టరు శ్రీ డి. శంకరస్వామి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి బోర్డు సమావేశం జిల్లా, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను గురించి చర్చించింది

1969 సంవత్సరపు ఖరీఫ్ పంట పథకాన్ని తయారుచేసి, వెంటనే పనుప్రారంభించవలసిందని కలెక్టరు అధికారులను కోరారు. యూరాల్లో గ్రామ పంచాయితీలో బస్సు స్టాండ్ పైన లక్ష పన్నెండు వేల అయిదువందల రూపాయల వ్యయంతో నిర్మించే 21 దుకాణాల నమూనాలను జిల్లా ఎరియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బోర్డుకు సమర్పించారు.

భారాన్‌పల్లి జవహర్ రిఫ్ జరిగేషన్ పథకం క్రింద నిర్మిస్తున్న గొలుసును తగ్గించవలసిందని కలెక్టర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును కోరారు.

జిల్లాలో గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాన్ని బోర్డు సమీక్షించింది.

బీడుభూములు పథకం అమలుకు సంబంధించి గ్రామీణ కార్యక్రమాలపై చర్చించవలసిందని సీనియర్ వాల్ డెవలప్‌మెంట్ అధికారికి కలెక్టరు సూచించారు.

ప్రాథమిక ప్రాథమికేతర విద్యార్థి కరణ చేయవలసిన ఆరు గ్రామాల పేర్లను మూడింటివలసిందని విద్యాధికారి కోరినారు. ఇంజనీరు కలెక్టరు కోరారు.

జిల్లాలో అమలుజరుగుతున్న కరవు నివారణ కార్యక్రమాలను కూడా సమావేశంలో సమీక్షించారు.

బెంగుళూరు, ఏప్రిల్ 8—

హిందుస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ 1968-69 ఆర్థిక సంవత్సరంలో మూడు లక్షల రూపాయి గడియారాలను ఉత్పత్తి చేసి గరిష్ఠ స్థాయిని చేరుకొన్నది.

గడచిన సంవత్సరం ఇదే సమయానికి రెండు లక్షల 80 వేల గడియారాలను ఉత్పత్తి చేసింది.

తెలంగాణా వేతన్‌దార్ల ప్రత్యక్షచర్య

కోర్కెలు మన్నించనందుకు ప్రభుత్వంతో సహాయం నిరాకరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)—

హైదరాబాద్, ఏప్రిల్ 8 — పెద్దపెట్టున గ్రామవిధులను బహిష్కరిస్తామని తమ కోర్కెలను దీర్ఘకాలం గడిచినా అవి పరిష్కృతంగావుండినందుకు నిరసనగా నిన్నటి నుంచి ప్రభుత్వంతో సహకరించడానికి నిరాకరించడం ద్వారా తెలంగాణా వతన్‌దారుల సంఘం ప్రత్యక్షచర్య ప్రారంభించింది.

మొన్న క్యూబలోని కార్యవర్గ సమావేశం తీర్మానాలను సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. లక్ష్మీనరసింహారావు నేడు విడుదల చేశారు.

తమ కోర్కెలను మన్నించే వరకు సహాయ నిరాకరణ కొనసాగుతునే ఉండుతుందని అయన అన్నారు.

[illegible] వాయుకుమార్ [illegible] ప్రాంతంలో [illegible] కృష్ణాలను [illegible] ఖండించింది.

[illegible] వంటి నిబంధన చేయాలని [illegible] కోరింది.

అదృష్టం వరించిన లాటరీ టికెట్లు

జైపూర్, ఏప్రిల్ 8— రాజస్థాన్ ప్రభుత్వం [illegible] డ్రాలో డి-088881 నెంబరుగల టిక్కెట్టు ప్రథమ బహుమతిని పొంది, లక్ష రూపాయల నగదును, ఒక అంబాసిడర్ కారును సంపాదించింది.

తూర్పు పశ్చిమాలు మొన్న ఇక్కడ పెట్టిన డ్రాలో వేలు విలువగల రెండవ బహుమతిని ఆర్-081609 నెంబరుగల టిక్కెట్టు ఇరవై అయిదువేల విలువైన తృతీయ బహుమతిని గెలిచాయి.

మొత్తం నాలుగు లక్షల విలువగల 158 బహుమతులు లభించాయి.

పంజాబ్ లాటరీలు

చండీఘడ్, ఏప్రిల్ 8— పంజాబ్ ప్రభుత్వం లాటరీలకు సంబంధించిన నాల్గవ డ్రాలో ఎస్-02945, డి-04463 నెంబర్లుగల టిక్కెట్లు ఒక్కొక్కటి 1.25 లక్షల రూపాయల విలువగల రెండు ప్రథమ బహుమతులను సంపాదించాయి.

ఒక్కొక్కటి ఇరవై వేల రూపాయల విలువగల రెండు ద్వితీయ బహుమతులు ఇ-71007, ఏఎ-51431 నెంబర్లు గల టిక్కెట్లకు సిద్ధించాయి.

సంఘ కార్యదర్శిపట్ల మేనేజరు ప్రవర్తన

జీవితబీమా సంస్థ హైదరాబాద్ డివిజనల్ ఉద్యోగుల నిరసన ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 8— సంఘ్ వదాన కార్యదర్శి శ్రీ వై. కృష్ణమూర్తిపట్ల డివిజనల్ మేనేజరు "అసభ్యకరంగా" ప్రవర్తించినందుకు నిరసనగా జీవిత బీమా సంస్థ హైదరాబాద్ డివిజనల్ కార్యాలయం ఉద్యోగులు నిన్న భోజన విరామ సమయంలో ప్రదర్శన జరిపారు.

తమ అసమ్మతిని తెలియజేసేందుకు డివిజనల్ మేనేజరు శ్రీ నోజర్ బోండీ ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశాన్ని ఉద్యోగులు బహిష్కరించారు. అయిన తన నిరసనం వెలిబుచ్చే వరకు ఆయన అధ్యక్షత వహించే సభలను బహిష్కరించాలని కూడా ఉద్యోగులు నిర్ణయించారు.

టి. డి. వసంత సమీపాన ఏప్రిల్ 8 నిన్న జరిగిన కాన్వాయ్‌లో స్వయంగా తప్పి పారిపోయిన తమిళనాడు మంత్రి శ్రీ ఎ. గోవిందస్వామిని జనరల్ అసెంబ్లీలో చేస్తున్నట్టు వార్త.

కొన్ని ఉద్యోగాలకు వయోపరిమితి 28 ఏండ్లకు పెంపు

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 8—ఉద్యోగాలకు వయోపరిమితి 25 సంవత్సరాలు కంటే హెచ్చుగాను, 28 ఏండ్లకంటే తక్కువగాను వున్న ఉద్యోగాల విషయంలో ప్రభుత్వోద్యోగులకు అభ్యర్థులను రిక్రూట్ చేయడానికి వయోపరిమితిని 28 ఏండ్లకు రాష్ట్ర ప్రభుత్వం హెచ్చించింది

లోయర్ డివిజన్ గుమస్తాలు, టైపిస్టులు, లైబ్రేరియన్లు వంటి కొన్ని రకాల ఉద్యోగుల రిక్రూట్‌మెంట్‌ను, పబ్లిక్ సర్వీసు కమిషన్ పరిధి నుంచి మార్చి, జిల్లా కలెక్టర్లకు ఆ అధికారాన్ని అప్పగిస్తూ కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

తెలంగాణా ప్రాంతంలోని ప్రజలకు ఉద్యోగావకాశాలను సమకూర్చే నిమిత్తం తెలంగాణాలో కొత్తగా రెండు వేల ఉద్యోగాలను సృష్టించాలని ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ రెండు వేల ఉద్యోగాలలో తెలంగాణా నిబంధనని మాత్రమే నియమిస్తారు.

జిల్లా స్థాయి వరకు కోర్టులలో తమిళం వినియోగం భాష

తమిళనాడుముఖ్యమంత్రి వెల్లడి

సేలం, ఏప్రిల్ 8— జిల్లా స్థాయివరకు కోర్టు వ్యవహారభాషగా తమిళాన్ని త్వరలో అనుమతించగలదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. కరుణానిధి మొన్న ఇక్కడ ప్రకటించారు.

న్యాయకోర్టు సంబంధమైన కొత్త పదాలను ఉపయోగించడంతోపాటు స్వచ్ఛమైన తమిళ పదాలను రూపొందించడానికి ప్రయత్నాలు జరగాలని ఆయన అన్నారు.

ఇతర భాషల నుంచి ఎటువు తెచ్చుకొన్న మాటలు కొద్దులలో ఉపయోగించబడుతున్నా వాటిని తీసివేసి 'స్వచ్ఛమైన తమిళ పదాలే' ప్రవేశపెట్టాలని శ్రీ కరుణానిధి సూచించారు.

సేలం న్యాయవాదుల సంఘం స్వర్ణోత్సవ ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ అయన అలా అన్నారు.

హోటల్ పరిశ్రమలో విదేశీ పెట్టుబడి

ప్రభుత్వం ప్రోత్సహించాలని సర్వే కమిటీ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8—భారతీయ హోటల్ పరిశ్రమలో విదేశీపెట్టుబడి, సహకారాన్ని పెంచుటకు ప్రోత్సహించాలని, హోటల్ సమీక్ష సర్వేకమిటీ ప్రభుత్వాన్ని కోరింది.

భవిష్యత్తులో ప్రయాణికుల అవసరాలను అందనా వేసిన తర్వాత, అంతర్జాతీయ సహకారంతో నిర్మించిన హోటల్స్ దేశీయ పరిశ్రమకు అవసరమైన ఆర్థిక వనరులను పెంపొందించ చేయడమే కాక, హోటల్ నిర్వహణలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పిందని యాత్రికులు, పౌరవిమానయాన మంత్రిత్వశాఖ నియమించిన ఈ కమిటీ అభిప్రాయపడింది.

యాత్రా శాఖకు చెందిన డిప్యూటి డైరక్టర్ జనరల్ శ్రీ ఎస్.డి. ఖన్నా అధ్యక్షత హోటల్ యజమానులు, విమానయాన తదితర ట్రావెల్ ఏజెంట్ల ప్రతినిధులతో ఏర్పడిన ఈ సంఘం దేశంలో హోటల్ వ్యవహారాల సంబంధంపుడు సర్వేను ఏర్పాటు చేయాలని సూచించింది ఇట్టి సర్వేవల్ల హోటల్స్ రైపున్యాం" పరిశ్రమ పనులలో పొదుపు అభివృద్ధి అవుతాయని ఈ కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది.

ముస్సోరీ కొండలలో రాక్ పాస్ఫేట్ నిధులు

వినియోగానికి డెహరాడూన్ సమీపంలో ఫ్యాక్టరీ నిర్మాణం

డెహరాడూన్, ఏప్రిల్ 8—వ్యాపారంలో లాభాలు అర్జించి పెట్టగల రాక్ ఫాస్ఫేట్స్‌ను ముస్సోరీ కొండలలో గనులు, భూగర్భ పరిశోధన నిపుణులు కనుగొన్నారు.

ఆ కొండలలోని రాళ్ళు ప్రాంతాలలో అవసరమైన ఫాస్ఫేట్ విభిన్నంగా ప్రాథమిక సర్వేకలవల వెల్లడిస్తున్నదని భారత ఎరువుల కర్మాగారం చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎస్. ఎస్. విస్సా తెలియజేశారు.

ఆ ప్రాంతంలో ఫాస్ఫేట్స్ పరిశీలిత కార్యక్రమంలో భారత భూగర్భ పరిశోధన సంస్థ, ఆటోమేటు ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికలో ఎరువుల కర్మాగారం నిమగ్నమై వున్నాయని ఆయన అన్నారు.

ఎరువుల కర్మాగారానికి రాళ్ళను సరఫరా చేయడానికి ఏడుగురు ఆ రాళ్ళను శుద్ధి చేయడానికి బాగా సమీపంగా డెహరాడూన్ నగర పరిధిలో ఒక ఫ్యాక్టరీని నిర్మించనున్నట్లు కూడా అయన చెప్పారు.

పారిస్ బోవరిలు యూరో ఫెడరేషన్ వలంటీరు తమ రాష్ట్రంలో నానాటికీ తీవ్రమవుతూ రావుతున్న విద్యుత్ సమస్య పరిష్కారానికి రక్షణ దర్యాప్తు గ్రేకొనాలని కోరుతూ ఏప్రిల్ 21 వ తేదీన పార్లమెంట్ ముందు ప్రదర్శన జరపనున్నట్లు తిరువేంద్రం వార్త.



అంబాలాలో ఇటీవల జరిగిన 3.7" హోవిట్జర్ పిరంగి స్వర్ణోత్సవంలో సైనిక విన్యాసాన్ని తిలకిస్తున్న సైన్యాధ్యక్షుడు జనరల్ కుమార మంగళం

జపాన్‌కు వేయి లక్షల టన్నుల ముడి ఇనుము

ఎగుమతి చేయడానికి ఇండియా సంసిద్ధత

సంప్రతింపులు జరిపేనిమిత్తం టోకియోకు భారతీయ ప్రతినిధివర్గం పయనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8—

జపాన్‌కు దీర్ఘకాలిక ప్రాతిపదికపై వేయి లక్షల టన్నుల ముడి ఇనుము ఎగుమతి చేయడానికి ఇండియా సంసిద్ధత వ్యక్తపరచింది. ఈ విషయంపై వచ్చే వారంలో టోకియోలో సంప్రతింపులు ప్రారంభమవుతాయి.

ఖనిజం, లోహం వ్యాపారసంస్థ చెయిర్మన్ శ్రీ ఆర్. బాల్ నిన్నటి గోష్ఠిలో పత్రికా విలేకరులతో, జపానీకు ముడి ఇనుమును ముఖ్యంగా బైలడిలా, బారజ్‌వాడ దైతారి గనుల నుంచి సప్లయి చేయ సంకల్పించినట్టు చెప్పారు.

శ్రీ బాల్ నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం టోకియోకు ఈ వారం చివరలో బయలుదేరుతున్నారు. ఈ ప్రతినిధివర్గంలో ఖనిజ, లోహం వ్యాపారసంస్థ, భారీయ ఖనిజాభివృద్ధి సంస్థ, రక్షణ శాఖ ఇనుపాకులయాన శాఖల తరఫున ఇరువురు చొప్పున ప్రతినిధులుంటారు.

1968-69 లో ముడి ఇనుము ఎగుమతుల అమ్మకంద్వారా 83 కోట్ల విదేశీ మారక ద్రవ్యం సంపాదించడంతో ఖనిజ, లోహం వ్యాపారసంస్థ ఈ సంకల్పానికి వచ్చింది. అంతకు ముందు సంవత్సరంలో 71 కోట్ల విదేశీ మారకద్రవ్యం సాధించారు.

1969 మార్చి నెలలో అంతమైన సంవత్సరంలో విదేశీ మారక ద్రవ్యం ఆర్జనలో సాధించిన పెంపులు 17 శాతం.

1968-69 లో ఎగుమతి చేసిన మొత్తం ముడి ఇనుము 165 లక్ష టన్నులుంటుంది. ఇందులో ఖనిజ, లోహం వ్యాపారసంస్థ ఎగుమతులు 90 లక్షల టన్నుల వరకు వున్నాయి.

ముడి మాంగనీస్ ఎగుమతులలో వ్యాపార సంస్థ అమ్మకాలు రెండు లక్షల టన్నులు అదనంగా జరిగినవి.

1968-69లో 11.7 లక్షల టన్నుల ముడి మాంగనీస్ ఎగుమతిజరిగింది, 1969-70 లో దీని లక్ష్యం 13 లక్షల టన్నులుగా నిర్ణయించారు.

జపాన్ వెళుతున్న ప్రతినిధివర్గం అక్కడ తొమ్మిది ఉక్కు ఫ్యాక్టరీల యజమానులతో సంప్రతింపులు జరుపుతారు. జపాన్‌కు ఇండియా అమ్మకాలు ద్వగుణీకృతం కాగలవన్న లాభాలాన్ని శ్రీ బాల్ వెల్లడించారు.

జపాన్‌కు ముడి ఇనుము ఎగుమతుల వివరయంలో ఇండియా ఆస్ట్రేలియాతో తీవ్ర పోటీని ఎదుర్కొనవలసి వుంటుంది, అయితే ఇండియాలో గనుల త్రవ్వకం కార్యక్రమాలు, రేవు సౌకర్యాలు మెరుగు పరచిన పక్షంలో ఇండియా అధికృత సాధించగలదు.

1970 నాటికి వరి, గోధుమ విస్తారంగా సేద్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8— ఉత్తర భారతదేశంలో 1970 నాటికి వరి ఉత్పత్తి దక్షిణ దేశంలోని తూర్పు ప్రాంతాలలో కొత్తగా గోధుమ సేద్యాన్ని విస్తరించవలసిందిగా జరుగుతుందని ఒక అధికార వర్గపు వర్గం తెలియజేస్తున్నది.

దాంతోపాటు వ్యవసాయాలు పరిశోధన సంస్థలు పరిశోధన విద్యా రంగాలలో ఇటీవల అభివృద్ధి అన్న అంశంపై ఒక నివేదికను తయారు చేసింది.

టైమ్స్ ఆఫ్ ఇండియా, ఏ. ఆర్. 8 వంటి సుస్థిరమైన వంగడాల ద్వారా హరిత విప్లవం సాధించడానికి వ్యాధినిరోధక వంగడాలను రూపొందించడంలో చేసిన కృషిని రూపొందించడం జరిగింది.

1970 నాటికి ఉత్తరదేశంలో వరి ఉత్పత్తిలో దాదాపు అభివృద్ధి కలుగగలదని భావించబడింది.

సోంపేట, ఇచ్ఛాపురం తాలూకా గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

శ్రీ గౌతు లచ్చన్న ప్రభృతుల అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 8 — 1969-70 సంవత్సరంలో సోంపేట, ఇచ్ఛాపురం తాలూకాలలోని పెద్దగ్రామాలలో విద్యుత్ సరఫరా జరగవలసిన అత్యావసరాన్ని గురించి రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షులు, శాసన సభలో ప్రతిపక్ష నాయకులు అయిన శ్రీ గౌతు లచ్చన్న మండల పంచాయితీ సమితి ఉపాధ్యక్షులు శ్రీ బెందాలం రామమూర్తి నాయకులు, రాష్ట్ర మంత్రులు ప్రభుత్వాధికారులకు మొన్న విజ్ఞప్తులు చేశారు.

విజయవాడలో ఆక్రమణదారులు

బందరు కాల్వగట్టుపై పూరిగుడిసెలతొలగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, ఏప్రిల్ 8—గవర్నరుపేట గోపాలకృష్ణయ్య రోడ్డులో బందరు కాల్వ ప్రక్కన వున్న సుమారు మూడు వందల పాకలను వేలిండియాలు సుమారు రివెన్యూ అధికారులు పాయిద పోలీసుల సహాయంతో తొలగించి వేస్తున్నారు.

గత పదిహేను సంవత్సరాలనుంచి కాల్వ ప్రక్కన పాకలువేసుకొని సుమారు ఎనిమిది వందల కుటుంబాలవారు నివసిస్తున్నారు.

పాకలలో నివసించేవారికి అన్యత్రా స్థలాలను కేటాయించవలసినది గాను, అంతవరకు పాకలను తొలగించే కార్యక్రమాన్ని నిలుపుదల చేయవలసినది గాను శ్రీ మంత్రవాది విశ్వనాథరావు నేడుపోలీసు అధికారులకు, రివెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

తమిళనాడుకు కేంద్ర సహాయం

ఢిల్లీలో మంత్రి శ్రీ మతియళగన్ చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8—రాష్ట్రానికి కేటాయించే కేంద్ర సహాయం విషయమై సూత్రాలను సవరించాలని తమిళనాడు ఆర్థిక మంత్రి శ్రీ మతియళగన్ (వణాకా సంఘాన్ని కోరారు.

శ్రీ మతియళగన్ (వణాకా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గాడ్గిల్‌ను కలుసుకుని లోగడ సవరించిన సూత్రాల మూలంగా రాష్ట్రానికి భారం తగ్గిపోగా 50 కోట్లవరకు నష్టపోవస్తున్నట్టు చెప్పారు.

ఈ విషయమై తాను పరిశీలించి సవ్యస్థపరిచ్చేటానికి అవసరమైన విధానాలను కనుగొనగలనని శ్రీ గాడ్గిల్ చెప్పినట్టు తెలుస్తున్నది.

శ్రీ మతియళగన్ ఉపప్రధాని శ్రీ మొరార్జీని కలుసుకుని చర్చలు జరిపారు.

కేంద్ర నాయకులు తమ కోరికలపట్ల "సానుభూతి"ని ప్రదర్శించినట్టు అయన చెప్పారు.

శ్రీ మొరార్జీ, జగజీవన్‌రామ్‌లతో జరిపిన చర్చలలో రాష్ట్రంలోని దుర్భిక్ష స్థితి గురించి ఎక్కువగా ప్రస్తావన వచ్చిందట.

గుజరాత్‌లో రెండవ పెట్రోలు శుద్ధి కర్మాగారం ఏర్పాటు

నిపుణుల వైముఖ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 — రాష్ట్రంలోని పెట్రోలు గనులలో ఉత్పత్తి ఎక్కువైన దృష్ట్యా గుజరాత్‌లో రెండవ పెట్రోలు శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయాలన్న కోర్కె ఆదరణీయమే అయినప్పటికీ కొయాలి శుద్ధి కర్మాగార నిపుణులు తెలియజేశారు.

రెండవ శుద్ధి కర్మాగారానికి సంవత్సరానికి కోయాలివద్ద 40 లక్షల టన్నుల ఉత్పత్తి అవసరమని నిపుణులు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం 34 లక్షల టన్నులు ఉత్పత్తి అవుతున్నది.

గుజరాత్ లేక అస్సాంలో రెండవ శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయడానికి వ్యతిరేకంగా. కొత్తగా శుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేసేదుకు ప్రస్తుతం ఉన్నదానిని విస్తరించినట్లైతే మరింత అధికంగా లాభదాయకమని నిపుణులు, గుజరాత్‌లోని పారిశ్రామిక ప్రాంతాలలో నెలకొల్పుతున్న పరిశ్రమల బృందానికి తెలియజేశారు.

40 లక్షల టన్నుల ఉత్పత్తిచేసే కోయాలి శుద్ధికర్మాగారం నిర్మాణానికి 30.21 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని అందనా వేశారు. ముప్పయి లక్షల టన్నుల ఉత్పత్తికి పీలుగా ఆ కర్మాగారాన్ని విస్తరించడానికి అదనంగా మూడు కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని అందనా వేశారు. జాగ్రత్తగా పరిశీలన చేసి నట్లయితే ఈ అదనపు వ్యయం కూడా తొలుతముప్పయి లక్షల టన్నులు ఉత్పత్తి చేసే శుద్ధి కర్మాగారాన్ని నిర్మించుకోవచ్చునని వారు తెలియజేశారు.

మధురై జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో గడచిన పక్షం రోజులలోపల ఉదర సంబంధమైన వ్యాధి వల్ల నలభైమంది మరణించారని పత్రికారం అందినట్టు కోయంబత్తూర్ వార్త.

భీమసింగిలో చక్కెర ఫ్యాక్టరీ స్థాపనకు కృషి

మూడు తాలూకాల రైతుప్రముఖుల తోడ్పాటు

గంట్యాడ, ఏప్రిల్ 8—

భీమసింగి పంచదార ఫ్యాక్టరీ సత్వర నిర్మాణం గురించి గంట్యాడ పంచాయతీ సమితి సమాచార కేంద్రంలో విజయనగరం, శృంగవరపుకోట, భీమునిపట్నం తాలూకాల ప్రముఖ రైతులతో మొన్న సభ జరిగినది.

సభకు ఫ్యాక్టరీ పాలకవర్గం ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ కాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ శ్రీ కొట్టం శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు.

కాపనసభ్యులు శ్రీ కొళ్ళ అప్పలనాయుడు, శ్రీ పి. పాండాశివరాజు గంట్యాడ సమితి అధ్యక్షులు శ్రీ యు. ఎ. సూర్యనారాయణరాజు చక్కెర ఫ్యాక్టరీలు దగ్గరగా వున్న గ్రామాలు పరిసంపదలతో తులతూగుతున్నాయని ఈ తాలూకాల రైతాంగం ఆర్థిక పరిస్థితిని వృద్ధిచేయడానికి సంవత్సరంలోగా 1,250 టన్నుల ఉత్పత్తి స్థోమతగల ఫ్యాక్టరీని నెలకొల్పడానికి రు 250 లక్షల వ్యయం అగగలదని, వాటా మూలధనంకింద ఇదివరలో వసూలు చేసిన రు.3 లక్షలకాక 15వ తేదీలోగా మరొక 17 లక్షలు వసూలు చేయవలసినవి ఉపన్యసించారు.

ఆ మేరకు సభ ఏకగ్రీవంగా ఆమోదించినది

గంట్యాడ పంచాయతి సమితి పర్యంచలు అయిదు లక్షలు వాటా మూలధనం వసూలు చేయగలమని వాగ్దానం చేశారు.

నెలిమర్ల పంచాయతి సమితిలో జరిగిన సభలో ఆ సమితివారు అయిదు లక్షలు వాటా మూలధనం వసూలుచేయగలమని వాగ్దానం చేశారు.

మూడు తాలూకాల రైతు ప్రముఖులు ఈ చక్కెర ఫ్యాక్టరీ సత్వర నిర్మాణం గురించి కృషి చేస్తున్నారు.

పథకం ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు వలసిన కార్యక్రమం నిర్ణయించుకొనేందుకు ఫ్యాక్టర్స్ ఫెడరేషన్ వారు ఏర్పాటు చేసిన ఈ సభలో ఉత్సాహంతో రైతు సహితులు కూడా పాల్గొనడం ప్రత్యేకతగా భావిస్తున్నారు.

సదస్యులకు స్వాగతం పలుకుతూ సభాధ్యక్షులు డాక్టరు గోగినేని కోటయ్య చక్కెర ఫ్యాక్టరీ అవసరాన్ని వివరించారని రైతుల కర్తవ్యాన్ని తెలియజేశారు.

అన్నివిధాల వెనుకబడివున్న ప్రాంతమని, ఎల్లాడు ప్రాంతంలో చక్కెర ఫ్యాక్టరీ నిర్మాణావశ్యకత కలదని, ప్రభుత్వం అనుమతిస్తే అందులకు అవసరమైన స్థలం దానాన్ని రైతులు సమకూర్చగలరని శ్రీ టి. ఎస్. కృష్ణానంద్ వివరించారు.

శ్రీ బొమ్మిరెడ్డి నాగిరెడ్డి సహకార రంగంలో నిర్మించబడబోవు ఈ ఫ్యాక్టరీకి ప్రభుత్వం, పెద్దల సహకారాలు ఎంతయినా వుండగలవని ఆశిస్తూ మాట్లాడారు. శ్రీదరు పూరి నీరయ్య, శ్రీ తుమ్మల గోపాలకృష్ణమూర్తి ప్రభృతులు కూడా మాట్లాడినవిదవ 30 మంది సభ్యులతో రైతుల సమాజాను నిర్మరచి ఫ్యాక్టరీ నిర్మాణ సన్నాహాలకు వారికి తగు అధికారాలనిచ్చారు.

మైసూరు టూమికేరు జిల్లా రెండవ పథకరణ పిలుపు ప్రజాభిప్రాయ సేకరణకు సంపాదన్న సూచనను తిరస్కరించడంలో ప్రభుత్వం నిరంకుశ పూర్వకమైన, రైతుల శ్రేయస్సుకువిరుద్ధమైనవై ఉరివేత నిరసనగా ఫిబ్రవరి ఏడవ తేదీన అసెంబ్లీనుంచి ప్రతిపక్షం వాకౌట్ చేసినట్టు బెంగుళూరువార్త.

విపణివీధి

విజయవాడ, ఏప్రిల్ 8—

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	490.85
10 గ్రాములు	4.50

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	400.00
పాలకొల్లులో	320.00
అమలాపురంలో	300.00

ధాన్యం (కొత్తవి)

అక్కుల్లు 75 కి.గ్రా.	45.75
వెండ్లు	—

బియ్యం (పాతవి)

అక్కుల్లు 100 కి. గ్రా	102.00
వెండ్లు	113.00

అపరాలు

కందులు	76.00
మినుములు	102.00
పెసలు	104.00
శనగలు	—
వేరుశనగకాయ	—
వేరుశనగపప్పు	—
వేరుశనగ నూనె	393.70

మద్రాసు మార్కెట్

మద్రాసు, ఏప్రిల్ 8—

(ప్రభుత్వం)

వేరుశనగపప్పు	145.[illegible]
వేరుశనగ నూనె	385.[illegible]
వేరుశనగ వెండి	41.[illegible]
ఆముదం నూనె	[illegible]



Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd. Vijayawada